## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:269 | శుక్రవారం మే 1, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# జవాబుదారీతనం పెంచేందుకే

## సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం



విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి



- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పె÷–టటెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని,

## తమిళనాట డీఎంకే..

### పశ్చిమ బెంగాల్‌లో భాజపా: టుడేస్ చాణక్య



- బీజేపీ: 192 స్థానాలతో భారీ విజయం సాధించి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఓట్ల శాతం: 48%.
- తృణమూల్ కాంగ్రెస్ : 100 స్థానాలకు పడిపోనుంది. ఓట్ల శాతం: 38%.
- ఇతరులు: 0-2 స్థానాలు పొందే అవకాశం ఉంది.

తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే కూటమి మరోసారి అధికారంలోకి రానుందని మెజారిటీ సర్వేలు అభిప్రాయపడగా.. నేడు విడుదలైన టుడేస్ చాణక్య సంస్థ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేసింది. 234 స్థానాలకు గానూ 125 స్థానాలు రావొచ్చని అంచనా వేసింది. అయితే, తమిళనాట కొత్తగా బరిలోకి దిగిన విజయ్ పార్టీ టీవీకేకు.. అన్నాడీఎంకే కూటమి కంటే ఎక్కువ స్థానాలు వస్తాయంటూ పేర్కొంది. ఆ పార్టీకి 63 స్థానాలు రావొచ్చని తెలిపింది. అన్నాడీఎంకే కూటమి 45 స్థానాలతో మూడో స్థానంలో నిలవొచ్చంది. ఓట్ల శాతం పరంగా చూస్తే డీఎంకే కూటమికి 39 శాతం, టీవీకేకు 30 శాతం, అన్నాడీఎంకే కూటమికి 27 శాతం ఓట్లు రావొచ్చని (3 శాతం అటూఇటుగా) అంచనా వేసింది.

**పశ్చిమ బెంగాల్‌లో భాజపాకే అవకాశం!**

ఉత్కంఠగా సాగిన పశ్చిమ బెంగాల్ పోరులో భాజపాకు విజయావకాశాలు ఉన్నాయని టుడేస్ చాణక్య సర్వే సంస్థ అభిప్రాయపడింది. 294 స్థానాలకు గానూ 192 స్థానాలు (11o/–) ఆ పార్టీకి రావొచ్చని అంచనా వేసింది. పేజి 2లో ▶

## కుప్పం ఎయిర్‌పోర్టు భూసేకరణకు మార్గం సుగమం




దిల్లీ: కుప్పం విమానాశ్రయ భూసేకరణకు మార్గం సుగమమైంది. 150 ఎకరాల సేకరణ నోటిఫికేషన్లపై జోక్యం చేసుకోబోమని సుప్రీం కోర్టు తెలిపింది. భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను ఇటీవల ఏపీ హైకోర్టు కొట్టేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం తీర్పుపై పలువురు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ప్రజాప్రయోజనం స్పష్టంగా నిరూపించలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. సామాజిక ప్రభావం అంచనా నివేదిక తమకు ఇవ్వలేదన్నారు. అభ్యంతరం చెప్పే అవకాశం తమకు హైకోర్టులో ఇవ్వలేదని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. భూసేకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చింది.

# ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల


- 85.25 శాతం ఉత్తీర్ణత నమోదు
- 87.90 శాతం ఉత్తీర్ణతతో బాలిలు టాప్
- 96.07శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ఫస్ట్
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్

ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఫలితాలను ప్రకటించారు. టెన్త్ ఫలితాల్లో 85.25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది 81.14 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. టెన్త్ ఫలితాల్లో బాలికలు ముందంజలో ఉన్నారు. బాలికలు 87.90 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత పొందారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. 72.8 నుంచి 78.39కి ఉత్తీర్ణత శాతం పెరిగింది. వాట్సాప్ 'మన మిత్ర' సేవ ద్వారా 9552300009కు మెజేజ్ పంపి ఫలితాలను తెలుసుకోవచ్చు. పేజి 2లో ▶




## ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా..

# నలుగురి మృతి



పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పాలకొండ నుంచి సీతంపేట వెళ్లే మార్గంలోని ఘాట్ రోడ్డులో ఓ ఆటో బోల్తా పడిన ఘటనలో నలుగురు మృతి చెందారు. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. బొబ్బిలి నుంచి పార్వతీపురం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులకు పాలకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆటో డ్రైవర్‌తోపాటు ముగ్గురు మహిళా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిని సీతంపేట ఏజెన్సీకి చెందిన గిరిజనులుగా పోలీసులు భావిస్తున్నారు.


## !!! బ్యాంకు చెక్కు లు పడిపోయాయి !!!

ఏలూరు జిల్లా భీమడోలు మండలం పుల్లా గ్రామ కాపురస్తులు శ్రీ రావూరి ఉమామహేశ్వరరావు గారికి చెందిన హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ కి చెందిన చెక్కులు, పుల్లా నుండి గుండుగొలను వెళ్లే క్రమలో మార్గమధ్యంలో జారి పడిోయినవి.
ఈ బ్యాంకు చెక్కులు ఎవరికైనా దొరికితే, దయచేసి క్రింది ఫోన్ నంబర్ కు సంప్రదించగలరు.
అలా సంప్రదించిన వారికి నగదు పారితోషకం గా ఇవ్వబడును.

9494444168

రావూరి ఉమామహేశ్వరరావు
పుల్లా గ్రామం

## కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 30, 2026:**

మే 1వ తేదీన మంచిర్యాల జిల్లాలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో మే 1వ తేదీ ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న వేడుకలకు కార్మికులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు జిల్లాలోని మండలాలలో జరిగే వివిధ కార్యక్రమాలను ప్రజలు, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహణ.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన జర్నలిస్టులకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జారీ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని, ముఖ్యంగా జి.ఓ. నెం. 252లో పేర్కొన్న నియమ నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, నిజాయితీతో పరిశీలన చేపట్టి అర్హులైన వారికి మాత్రమే కార్డులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధుల సేవలను గౌరవిస్తూ, వారికి అవసరమైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల టాపర్ గా నిలిచిన విశ్వ భారతి సత్తా చాటిన నలంద విద్యానికేతన్





మండల ఫస్ట్ సాధించిన విద్యార్థితో విశ్వభారతి పాఠశాల ఉపాధ్యాయ బృందం

**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30**

2026 వ సంవత్సరం10వ తరగతి పరీక్ష ఫలితాలలో మండల 588 మార్కులతో మొదటి, స్థానాన్ని విశ్వ భారతి పాఠశాల కైవసం చేసుకోగా 575 మార్కులతో సత్తా సాటిన నలంద విద్యానికేతన్ ఈ సందర్భంగా మండల మొదటి స్థానం జె.గోవర్ధన్ 588 మార్కులు, మండల ద్వితీయ స్థానం సి.వీణశ్రీ 579 మార్కులు, తృతీయ స్థానం ఆర్. రోహిత 576 మార్కులు సాధించడం పట్ల పాఠశాల డైరెక్టర్ ఆర్.రామచంద్రయ్య, కరస్పాండెంట్ కే.రఘునాథరాజు లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విశ్వభారతి పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన 36 సంవత్సరాల నుంచి 33 సంవత్సరాలు మండల స్థానాన్ని కైవసం చేసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతీ సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు ప్రతిభ అవార్డులు, ఐఐఐటి సీట్లు, చెకుముకి టాలెంట్ టెస్టులు లాంటి పోటీ పరీక్షలలో విశ్వభారతి పాఠశాల మొదటి స్థానంలో నిలవడం ఎంతో గొప్ప విషయమన్నారు. నలంద పాఠశాల విద్యార్థులు 575 మార్కులు, మోడల్ పాఠశాల విద్యార్థులు 563 మార్కులు, మనీషా విధ్యానికేతన్ విద్యార్థులు 559 మార్కులు, కస్తూర్బా విద్యార్థులు 552 మార్కులు, సాధించారని మొత్తం మండల 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో 1 చక్రేనాయక్ తెలిపారు.

## సమ్మక్క- సారలమ్మ ట్రైబల్

### వర్సిటీ పనులు త్వరలో ప్రారంభం: కిషన్‌రెడ్డి

రాష్ట్రంలో రూ.85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ పనులు ప్రారంభమయ్యాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఎగుమతి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని విభాగాల్లో అభివృద్ధి చేసుకుంటూ వెళు తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ రైతు వేదిక వద్ద రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజం బాగుండాలంటే విద్య అవసరమని, పేదవారికి ఉచితంగా చదువు చెప్పాలనే ఉద్దేశంతోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. "దేవరకొండకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 కోట్లు ఇచ్చాం. ఎల్‌వోసీ పెట్టుకుంటే 24 గంటల్లో అప్రూవ్ చేస్తున్నాం. తొందర్లోనే ఎస్ఎల్‌బీసీ సొరంగం నిర్మాణం పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు మండలాలను సస్యశ్యామలం చేస్తాం" అని అన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్: రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ రూరల్, పంజాగుట్ట, బేగంపేట డివిజన్లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బోయిన్‌పల్లి, ఖైరతాబాద్, జీడిమెట్ల-2, సోమాజిగూడ తదితర సర్కిళ్లలో ఈ సోదాలు నిర్వహించారు. భారీగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్కిళ్లలో తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తోంది.

## సుదీర్ఘ యుద్ధానికి సిద్ధం: రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత్ తన సొంత నిర్ణయం మేరకే నిలిపివేసిందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సామర్థ్యం లేక ఆపరేషన్ సిందూర్ ను ఆపేయలేదని, అది ఒక వ్యూహాత్మకమైన నిర్ణయమని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. 'ఈ ఆపరేషన్ మన సాయుధ దళాల సమైక్యతకు కూడా ఒక ఉదాహరణ. ఇందులో మన త్రివిధ దళాలు సమన్వయంతో ముందుకువెళ్లాయి. సొంత నిబంధనల ప్రకారమే ఆపరేషన్‌ను ప్రారంభించి.. సరైన సమయంలోనే దాన్ని ముగించాం. ఇది స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయం. అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. ఉగ్రవాదం మానవత్వానికి మాయని మచ్చ అని పేర్కొన్నారు. దీనిపై పోరాటం కేవలం భద్రతకు సంబంధించిన విషయమే కాదని.. మానవత్వపు మౌలిక విలువలను పరిరక్షించేందుకని వ్యాఖ్యానించారు.

**పాక్ ఇంటర్నేషనల్ టెర్రరిజంకు కేంద్ర బిందువు..**

ఈ సందర్భంగా పాకిస్థాన్ (ఝుఎఅర్ఝుఅ)పై రాజ్‌నాథ్ సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశాన్ని అంతర్జాతీయ ఉగ్రవాదానికి కేంద్రంగా అభివర్ణించారు.

ఉగ్రవాదం కేవలం దేశ వ్యతిరేక చర్య మాత్రమే కాదని.. దానికి బహుముఖ కోణాలున్నాయన్నారు. దాన్ని కూకటివేళ్లతో సహా పెకిలించేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాక్ నిరంతరం ఉగ్రవాదానికి మద్దతిస్తోందని మండిపడ్డారు.

## డ్రగ్స్‌పై ఎల్కతుర్తి పోలీసుల అవగాహన సదస్సు

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ నరసింహారావు

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 30 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామంలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఎల్కతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. గ్రామ యువత, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ, యువత డ్రగ్స్ మరియు మత్తు పానీయాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా భవిష్యత్తు పూర్తిగా నాశనం అవుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. యువత స్పష్టమైన లక్ష్యాలతో క్రమశిక్షణతో ముందుకు సాగాలని, చెడు స్నేహాలు మరియు మత్తు పదార్థాల ప్రభావానికి లోనుకాకుండా జాగ్రత్తపడాలని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైతే కుటుంబం, చదువు, ఉద్యోగం వంటి అన్ని అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాజం మొత్తం కలిసి డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ కర్రే లక్ష్మి బిక్షపతి మాట్లాడుతూ, గ్రామంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ మారుపాక సందీప్ కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తూ యువతను సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తామని చెప్పారు. వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ప్రవర్తనను గమనించాలని సూచించారు. గ్రామంలో అనుమానాస్పదంగా మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు లావణ్య, స్వప్న, బిక్షపతి, రత్నాకర్ రావు, రాజేశ్వరరావు, ప్రభాకర్ రావు, చిరురాల రాజమౌగిలి, సుధాకర్, సుభాష్, సమ్మయ్య, రాజేందర్, మనోజ్, మానికిరణ్, ఎల్తూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. చివరగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయగా, గ్రామ ప్రజలు ఈ అవగాహన సదస్సును అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## తమిళనాట డీఎంకే..

మొదటిపేజీ తరువాయి

తృణమూల్ కాంగ్రెస్ కూటమికి 100 సీట్లు (11ం/-) రావొచ్చని పేర్కొంది. ఇతరులకు 0-2 స్థానాలు రావొచ్చని పేర్కొంది. భాజపాకు 48 శాతం ఓటింగ్ , తృణమూల్‌కు 38 శాతం (3 శాతం ం/-), ఇతరులకు 14 శాతం ఓటింగ్ రావొచ్చని టుడేస్ చాణక్య అభిప్రాయపడింది. ఇక కేరళలో అధికార ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య గట్టి పోటీ ఉండబోతోందని టుడేస్ చాణక్య అంచనా వేసింది. అయితే, యూడీఎఫ్‌కే ఎడ్జ్ ఉందని అభిప్రాయపడింది. 140 స్థానాలకు గానూ 69 (9ం/-) రావొచ్చని పేర్కొంది.

అస్సాంలో 50 శాతం ఓట్లు, 102 సీట్లతో భారీ భాజపా భారీ విజయం అందుకోబోతోందని పేర్కొంది.

## ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు. 'మీ కృషి, అంకితభావం ఫలించాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దు. ఇది ఒక పరీక్ష మాత్రమే. మళ్లీ ధైర్యంగా ప్రయత్నించండి. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుంది' అని లోకేశ్ పేర్కొన్నారు. మొదటి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా - 96.07శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో స్థానంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ 95.85శాతం ఉత్తీర్ణత సాధించింది. మూడో స్థానంలో విజయనగరం - 91.08శాతం, చివరి స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లా - 57.12శాతం ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాల వారీగా ఉత్తీర్ణత వివరాలు ఇలావున్నాయి. కర్నూలు జిల్లా - 71.08,విశాఖపట్నం - 89.51,గుంటూరు - 88.89,తూర్పు గోదావరి - 88.49, కృష్ణా జిల్లా- 88.06, ఎన్టీఆర్ జిల్లా -87.91,నెల్లూరు - 87.37,అనంతపురం - 77.17, చిత్తూరు- 76.69 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం హాజరైన విద్యార్థులు - 6,18,131కాగా, ఉత్తీర్ణులైన విద్యార్థులు - 5,26,954 పాసయ్యారు. రీకౌంటింగ్ / రీ-వెరిఫికేషన్: ఫలితాలపై అసంతృప్తి ఉన్న విద్యార్థులు మే 1 నుంచి మే 7వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500, రీ-వెరిఫికేషన్‌కు రూ.1,000 ఫీజు చెల్లించాలి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని వారి కోసం మే 25 నుంచి జూన్ 4 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. అపరాధ రుసుము లేకుండా మే 9 వరకు, రూ.50 అపరాధ రుసుముతో మే 10 నుంచి మే 25 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. సబ్జెక్టు వారీగా మార్కుల మెమోలు నాలుగు రోజుల్లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన బిసి గురుకులాలు

మొదటిపేజీ తరువాయి

మొత్తం 100 పాఠశాలల్లో 30 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ఈ సంస్థల విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించింది. ఈ అద్భుత విజయంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది కృషి ఫలితంగానే ఈ మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలిస్తున్నాయని అన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న ప్రోత్సాహక చర్యల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని, బీసీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంజేపీ బీసీ గురుకులాల ఈ విజయంతో ప్రభుత్వ విద్యా సంస్థలపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు మంత్రి సవిత.. కాగా, ఈ ఏడాది 6,18,131 మంది టెన్త్ పరీక్షలు రాయగా.. 5,26,9654 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.. అంటే 85.25 శాతం ఉత్తీర్ణత సాధించారు.. బాలురు 82.68 శాతం పాస్ అయితే.. బాలికలు 87.9 శాతం పాస్ అయ్యి మరోసారి సత్తా చాటారు.. ఇక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు మే 25 నుంచి ప్రారంభమై జూన్ 4 వరకు కొనసాగనున్నాయి. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు మరో అవకాశం లభిస్తుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మే 1 నుంచి మే 9 వరకు పరీక్ష ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. నిర్దిష్ట గడువులోపు ఫీజు చెల్లించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. ఇక, ఫలితాలపై సందేహాలు ఉన్న విద్యార్థులకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం కూడా అవకాశం కల్పించారు. మే 1 నుంచి మే 7 వరకు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సరైన ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఏపీలో పెట్టుబడులకు టైటాన్ గ్రూప్ ఆసక్తి.. మంత్రి జనార్దన్‌రెడ్డితో ప్రతినిధుల భేటీ

అమరావతి: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో టైటాన్ డిఫెన్స్ గ్రూప్ ప్రతినిధులు భేటీ అయ్యారు. టైటాన్ డిఫెన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ ఛైర్మన్, సీఈవో కె.గిరికుమార్, సంస్థ ప్రతినిధులు సచివాలయంలో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారు. కర్నూలు ఎయిర్‌పోర్టులో ఎమ్ఆర్‌వో, సిమ్యులేషన్ సెంటర్ల ఏర్పాటు, నంద్యాల జిల్లాలో డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ స్థాపనకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, మైనింగ్ వంటి బహుళ రంగాల్లో తమ సంస్థకు ఉన్న అనుభవాన్ని ప్రతినిధులు వివరించారు. ప్రస్తుతం ఏపీలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని టైటాన్ సంస్థ ప్రతినిధులకు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకొచ్చే సంస్థలకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడించారు. సుస్థిర పాలనపై విశ్వాసంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని చెప్పారు.

## జవాబుదారీతనం పెంచేందుకే

మొదటిపేజీ తరువాయి



అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, బిసి కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణన ప్రక్రియ ద్వారా జనగణన వేగవంతం,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 30, 2026:**

జనగణన-2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ద్వారా కార్యక్రమం వేగవంతం అవుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బెపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన






కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో https://se.census.gov.in వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో తమకు కేటాయించిన బ్లాక్ లలోని ఇండ్లను సందర్శించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అంతకుముందు హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సుమన్ తో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగే విధంగా ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**వెల్దండ,మే,01 (జనసముద్రం న్యూస్)**

భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పకాడి బసవయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను సమాజంలో ప్రతిష్ఠించాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత భేదాలను పక్కనబెట్టి ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించే సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్,అంబేద్కర్ వాది బైరి నరేష్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి జోగు రమేష్ ల చేతుల



మీదుగా అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వాళ్ళు మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి దిశానిర్దేశం చేస్తుందని, ఆయన ఆలోచనలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తురి ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపిపి జయ



ప్రకాష్, చెర్కూర్ సర్పంచ్ బచ్చులకూర శ్రీనివాస్, రాచుర్ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ హనుమంత్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పు అపర్ణ తిరుమలరావు,మాదిగల ఐక్యవేదిక మండలాధ్యక్షుడు దుల్ల సామెల్, ప్రధాన కార్యదర్శి మల్లేష్,వార్డు మెంబర్స్ కొమ్ము వేంకటయ్య,దాన్సింగ్ నాయక్, అంజయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పకాడి రాంజనేయులు, కొమ్ము విజయ్ కుమార్, పకాడి జగదీష్,కొమ్ము జలందర్,కొమ్ము రవి,పకాడి శశికుమార్,కొమ్ము ఆనంద్, కొమ్ము పర్వతాలు,కొమ్ము భాస్కర్,ముదికొండ రమేష్,మీసాల రాజు,డీలర్ వెంకటయ్య, అంజయ్య, బాబురావు యువజన సంఘం సభ్యులు,పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 30, 2026:**

ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను సాధించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి, సంపుట, నగరం, బుయ్యారం గ్రామాలలో పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి అజయ్ పథకంతో పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నీల్వాయి గ్రామంలో నిర్వహించిన జనగణన శిక్షణ తరగతులకు హాజరై సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. జనగణన ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సుంపుటం గ్రామపంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు అటవీ శాఖ అధికారుల వల్ల నిలిచిపోయిన అంశంపై విచారణ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అటవీ శాఖ అధికారి



(ఎఫ్ఆర్ఓ), తహసీల్దార్‌తో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నగరం గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని సందర్శించి, పెన్షన్ లబ్ధిదారులు, బి పి ఓ, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి గ్రామంలోని సంక్షేమ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించారు. బుయ్యారం గ్రామపంచాయతీని సందర్శించి ఎస్‌సి కాలనీలో పి.ఎం. అజయ్ పథకం క్రింద చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రత్యక్షంగా



మాట్లాడి, వారికి అందుతున్న ప్రయోజనాల వివరాలు తెలుసుకున్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, రాయితీలు, ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పి.ఎం. అజయ్ పథకం కింద గుర్తించిన అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు,

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 20,000 నగదు పారితోషకం

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చి 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన జలగం తిరుపతిరావు ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ ప్రతిభ కనబరిచి 500 పై మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు నగదు పారితోషకం ఇవ్వడం జరిగింది పి రేవంత్ 527కు 10000బి .హర్షిణి 523 కు 5000పి.సాయి సంజన 512 కు3000 సృజన 507 కు 2000 గ్రామ సర్పంచ్ అరవింద ఉపసర్పంచ్ బిట్ల బాబు




విలేజ్ సెక్రటరీ చేతుల మీదుగా గ్రామస్తుల తల్లిదండ్రుల సమక్షంలో అందజేయడం జరిగింది కొలనూర్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో వరుసగా మూడవసారి హాట్రిక్ ఫలితాలు సాధించినందుకు తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులను సన్మానించి అభినందించారు.

# ఘనంగా ఎమ్మెల్యే పాయం దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**


కరకగూడెం మండల పర్యటనలో భాగంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు




మరియు వారి సతీమణి ప్రమీల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఘనంగా వేడుకలను నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారితో కేక్ కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడగా, వివిధ శాఖల అధికారులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మహిళలు పాల్గొని ఎమ్మెల్యే కి తమ శుభాకాంక్షలు తెలిపారు..

# హైదరాబాద్‌లో భట్రాజు సంఘం ఎన్నిక పై వివాదం : రద్దు చేయాలని డిమాండ్






**●కోరం లేకుండా ఎన్నికలు? భట్రాజు సంఘంలో ఉద్రిక్తతలు తీవ్రం**

**●బాహ్య వ్యక్తి అధ్యక్షుడిగా ఎంపిక ఎన్నికలపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు**

**●సభ్యులకు సమాచారం లేకుండా ఎన్నికలు నిర్వహణ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు**

**●పారదర్శకత లేకపోవడంతో ఎన్నికలు రద్దు చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది**

**జనసముద్రం హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం హైదరాబాద్ జిల్లా-1 శాఖలో ఇటీవల నిర్వహించిన ఎన్నిక వివాదాస్పదంగా మారింది. మార్చి 22, 2026న జరిగిన ఈ ఎన్నికలను రద్దు చేయాలని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ రిజిస్ట్రార్ మరియు హామీల కార్యాలయానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. సంఘ ప్రతినిధుల ప్రకారం, ఈ ఎన్నికలు సరైన కోరం లేకుండా నిర్వహించబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో సుమారు 120 కుటుంబాలు ఉన్నప్పటికీ, కేవలం 28 మంది సభ్యులతోనే ఎన్నికలు జరపడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. పలువురు సభ్యులు ఎన్నికల ప్రక్రియ గురించి ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇక అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రాంతం వాసి కావడం హైదరాబాద్ జిల్లా-1కు చెందినవారు కాకుండా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందినవారని కమిటీ పేర్కొంది. అదనంగా సంఘ ఉపనిబంధనలను ఉల్లంఘిస్తూ సరైన సభ్యత్వ నమోదు లేకుండానే ఎన్నికలు నిర్వహించారని, తమ జిల్లాల్లో నివసించని వ్యక్తులను బాధ్యతలలో నియమించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, మార్చి 22న జరిగిన ఎన్నికల ఫలితాలను తక్షణమే రద్దు చేసి, అర్హులైన సభ్యులందరిని నమోదు చేసుకునేందుకు గడువు ఇవ్వాలని కమిటీ కోరింది. అలాగే, అధికారిక పర్యవేక్షణలో పారదర్శకంగా తిరిగి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. ఈ అంశంపై విచారణ జరిపి, కొత్త ఎన్నికల తేదీని ప్రకటించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కమిటీ కోరింది.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి,





**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 30, 2026:**

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల 1, తిమ్మాపూర్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకుల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ల్యాబ్, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,





**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 30, 2026 : మంచిర్యాల**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల సాయికుంట ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63, 163 జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో విపిఆర్ విద్య పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

- 594 మార్కులతో టాప్ లో నిలిచిన సీహెచ్.మానస
- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు
- పదో తరగతిలో ఫలితాల్లో మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. అందరూ ఉత్తీర్ణత.

**నెల్లూరు, ఏప్రిల్ 30, జన సముద్రం జిల్లాప్రతినిధి**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మానసపుత్రిక, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నడుస్తున్న విపిఆర్ విద్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో సీహెచ్ మానస అనే విద్యార్థిని



600కు 594 మార్కులు సాధించి టాప్‌లో నిలిచింది. తర్వాత శ్రీ మాన్య 587 మార్కులు, నిదర్శిని 579 మార్కులు సాధించారు. పదో తరగతిలో ఫలితాల్లో మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా..31 మంది ఉత్తీర్ణత సాధించి విజయదుంధుబి మోగించారు. వారిలో 28 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. విద్యార్థులు సాధించిన విజయం పట్ల నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని విపిఆర్ క్యాంపు కార్యాలయంలో విపిఆర్ దంపతులను కలిసిన సిహెచ్ మానసను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని ఉన్నత చదువులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందిస్తామని వారు స్పష్టం చేశారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌ను, సిబ్బందిని, తల్లిదండ్రులను, విద్యార్థులను అభినందించారు. మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కనుపర్తిపాడులో ఫూ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2016లో 'వి.పి.ఆర్ విద్య' పాఠశాల ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ వస్తున్నారు. పాఠశాలలో చదివే నిరుపేద పిల్లలకు అన్నీ ఉచితంగానే అందిస్తున్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి స్కూల్ యూనిఫాం, పుస్తకాలు, షూస్, బ్యాగ్స్, ఇతర వస్తువులు అన్నీ ఉచితంగానే ఇస్తారు. పరిశుభ్రమైన వాతావరణంలో వండిన భోజనాన్ని పిల్లలకు మధ్యాహ్నం ఉచితంగా పెడతారు. అలాగే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరును పిల్లలకు సమకూరుస్తున్నారు.

# వేములవాడ అభివృద్ధికి మరో కీలక అడుగు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చి 30**

రూ. 2 కోట్ల 69 లక్షలతో నాంపల్లి చెరువు బండ్ సుందరీకరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా శంకుస్థాపన చేశారుఈ అభివృద్ధి పనులతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధికి రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు అందమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడనుంది పర్యాటక ఆకర్షణగా కూడా నాంపల్లి చెరువు బండ్ రూపుదిద్దుకోనుందిముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం చెరువులు కుంటలు నాళాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోంది.







# దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది అదే రేపటి తరం తలరాతను మారుస్తుంది:నేనావత్ బాలు నాయక్


విద్యతోనే సమాజం ఎదుగుతుంది
- విద్యార్థుల భవిష్యత్ బలపడే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 30.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

దేవరకొండ నియోజకవర్గంలోని కొండల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామ రైతు వేదిక వద్ద 20 ఎకరాల్లో 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్ ఙబి శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసన మండలి సభ్యులు గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులునేనావత్ బాలు నాయక్‌మా ప్రభుత్వం "విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం" అన్న నమ్మకంతో, రాష్ట్రంలోని విద్యావ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తోంది. దేవరకొండలో నిర్మిస్తున్న ఈ స్కూల్ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా, ఒక గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో, దేవరకొండలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా ముందుకు తీసుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎ. రేవంత్ రెడ్డి తో కలిసి ప్రారంభం చేసుకుందాం అని అన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు క్యాంపస్‌లోనే ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం.విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, క్రీడా కార్యక్రమాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని ఈ సమగ్ర ఇంటిగ్రేటెడ్



స్కూల్ మోడల్ తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం.పనులు వేగంగా సాగేందుకు ప్రతి 15 రోజులకు నిధులు విడుదల చేస్తున్నాం అని మంత్రి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే డైట్ చార్జీలను 40%, కాస్మెటిక్ చార్జీలను 200% పెంచి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నాం.ప్రజా ప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకునే విధానాన్ని అమలు చేస్తున్నాం.గ్రామీణ రహదారి సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, అలాగే స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఇది ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడం వల్ల రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ



సంకల్పమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.దేవరకొండలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకలుగా చేయాలని మంత్రి ని కోరారు.దేవరకొండలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతంగానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది.కొండమల్లేపల్లి గ్రామంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో 80. 00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి రామ్మోషన్,మన్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు నాయిని జమున మాధవరెడ్డి, దొంతం అలివేలు సంజీవరెడ్డి,ఆర్ డి ఓ రమణా రెడ్డి గారు,డి ఈ ఓ ,కోల్ ముంతల్ పహాడ్ గ్రామ సరస్వతి రవినాయక్ ,సర్పంచ్ యుగేందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మెగా ఇంజనీరింగ్ సంస్థ లక్ష్మారెడ్డి,సెస్ ,ఙ ఈ , డబ్ల్యూ ఏ డి సి నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మండల పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# హనియ ను సన్మానించిన పాషా...



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30 మహమ్మద్ అఫ్రోజ్ :**

రెండు రోజుల క్రితం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 550 మార్కులు సాధించిన పట్టణానికి చెందిన వివేకానంద హైస్కూల్ విద్యార్థిని, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ కూతురు హనియ హోరిన్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, రహిమోద్దీన్, షారు, మజార్, అనస్, అబూజర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 30, 2026:**

ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ప్ సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ భారతి లతో కలిసి హాజరై స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను విస్తరించాలని తెలిపారు. పెట్రోల్ బంకులు, డెయిరీలు, సోలార్ పవర్ ప్లాంట్లు, స్టిచింగ్, ప్లంబింగ్ వంటి రంగాల్లో మహిళలు ముందుకు రావాలని తెలిపారు. మహిళల సామర్థ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం 100 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, సహాయక సంఘాల మహిళలు ఇందులో పాల్గొని సర్టిఫికెట్ పొందిన అనంతరం వారి నైపుణ్యాల ఆధారంగా ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న రంగాలను



గుర్తించి సహాయక సంఘాలు తమ కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన మహిళా శక్తి భవన్‌ను శిక్షణ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని, ప్యాడీ కమిషన్‌లో సుమారు 65 శాతం స్వయం సహాయక సంఘాలకు చేరిందని తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి, వచ్చే పంట సీజన్‌కు అవసరమైన విత్తనాల ఎంపికలో స్వయం సహాయక సంఘాల సభ్యులు భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిలో ఉందని, జిల్లా సమాఖ్య సభ్యులు ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. మెషిన్, సెంట్రింగ్, సిమెంట్ ఇటుక యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యూనిట్ల స్థాపనకు ఇందిరా మహిళా శక్తి పథకం, పి ఎం ఎఫ్ ఎం ఈ ద్వారా ఆర్థిక సహాయం, శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి,


- తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 30, 2026:**

ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలనీ తెలంగాణ రాష్ట విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతుల కల్పన, అకడమిక్ ప్యానెల్ విజిట్, ప్రీ ప్రైమరీ పాఠశాలలో వసతుల కల్పన, అధార్/అపార్ పురోగతి, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణ పురోగతి, కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాలల ఎస్ ఎస్ సి, ఇంటర్ తప్పిన విద్యార్థులకు శిక్షణ, ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు



వేరువేరుగా మూత్రశాలలు, ఇతర పూర్తి సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో ఫలితాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని, గత ఫలితాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆధార్/అపార్ నమోదు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులలో 10వ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలలో అనుతీర్ణులైన వారికి సరైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా విద్యాశాఖ వారోత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని



తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రైత శకం 48 కాలసూచిక ఆవిష్కరించిన ఎల్కతుర్తి ఎస్సై నరసింహారావు

- ఎస్సై నరసింహారావును సన్మానించిన సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 30 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నరసింహారావు చేత త్రైత శకం 48 కాలసూచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి ఎస్ఐ నరసింహారావును శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ, త్రైత శకం కాలసూచికలో ఆధ్యాత్మిక అంశాలను సమగ్రంగా, సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. ఇందులో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం




విశదంగా వివరించబడిందని పేర్కొన్నారు.జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ, "యుగాది" అనే పదం "ఉగాది"గా ఎలా మారిందో అర్థవంతంగా వివరించారని స్వామివారిని కొనియాడారు. అలాగే చైత్రమాసం నుండి ఫాల్గుణమాసం వరకు తెలుగు సంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా ఈ కాలసూచిక రూపొందించబడినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సదానిరంజన్ సిద్ధాంతి, రాకేష్, స్రవంతి, రాణి, క్షేత్రగ్న, దివిజ, తనుష, ఋషి, మోక్షజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధమైన దత్తతతో పూర్తి ప్రయోజనాలు,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 30, 2026:**

చట్టబద్ధమైన దత్తత ప్రక్రియతో తల్లిదండ్రులుగా పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "దత్తత కార్యక్రమాలు ఙ ఫోస్టర్ కేర్ అవగాహన" జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి



రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం క్రింద చట్టబద్ధ దత్తత విధానం గురించి అవగాహన కల్పిస్తూ చట్టబద్ధంగా దత్తత పొందడం ద్వారా పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని



తెలిపారు. చట్టబద్ధ, చట్టవిరుద్ధ దత్తత మధ్య తేడాలను వివరించారు. మరిన్ని వివరాలు, సహాయం కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. దత్తత తల్లిదండ్రులు దత్తతకు ముందు, దత్తత తరువాత తమ అనుభవాలను పంచుకుంటూ చట్టబద్ధ దత్తత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం చట్టబద్ధ దత్తత ప్రక్రియను సులభతరం చేయడానికి హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించడం జరిగిందని, వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటీలు, ఆశా సూపర్వైజర్లు, దత్తత తల్లిదండ్రులు, డీసీపీయూ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు సారథికి ఆత్మీయ వీడ్కోలు!

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం వేదికగా నిర్వహించిన వీడ్కోలు వేడుక అత్యంత ఘనంగా, ఆత్మీయతతో కూడిన వాతావరణంలో సాగింది. సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి, తనదైన ముద్ర వేసిన డిజిపి బి. శివధర్ రెడ్డి నిష్క్రమణ సమయంలో సహచర అధికారులు, సిబ్బంది భావోద్వేగానికి లోనయ్యారు.కార్యక్రమ ఆరంభంలో, శివధర్ రెడ్డి తన బాధ్యతలను శాంతిభద్రతల డిజిపి మహేష్ ఎం. భగవత్ కు అప్పగించారు. నూతన డిజిపి గా సి.వి. ఆనంద్ బాధ్యతలు స్వీకరించే వరకు, ఇన్చార్జ్ డీజీపీగా మహేష్ భగవత్ వ్యవహరించనున్నారు. అధికారిక బదిలీ ప్రక్రియ అనంతరం, వీడ్కోలు పలికేందుకు తరలివచ్చిన ఐపిఎస్ అధికారులు, సిబ్బంది కి చేతులు ఊపుతూ అభివాదం చేస్తూ తనను కలిసేందుకు వచ్చిన కరచాలనం చేస్తూ, ఆత్మీయంగా పలకరిస్తూ శివధర్ రెడ్డి ముందుకు సాగారు.అనంతరం పూలతో అలంకరించిన వాహనంపై నిలబడి, అందరికీ చేతులు ఊపుతూ అభివాదం చేశారు. పోలీసు సంప్రదాయంలో అత్యంత గౌరవప్రదమైన రీతిలో ఐపిఎస్ అధికారులు తాళ్లతో ఆ వాహనాన్ని తాగుతుండగా, ఇతర సిబ్బంది డిజిపి పై పూలు చల్లుతూ కార్యాలయ ప్రధాన ద్వారం వరకు సాగనంపారు.

జనసముద్రం

శుక్రవారం మే 1, 2026

# కోహెడ లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం .

**-హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**






ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరీ సౌజన్య,మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, కోహెడ సర్పంచ్ బందెల సుజాత–బాలకిషన్ వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆఫ్ లైన్ నుండి ఆన్ లైన్ కి ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు రావడం వల్ల మళ్ళీ ఆఫ్ లైన్ లో కొనుగోలు కేంద్రాలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ రైతులకు మనం అండగా ఉన్నామని తెలియడానికి ఐదుగురు సభ్యులతో కమిటీ వేస్తున్నాం.గ్రామాల్లో తాగునీరు సరఫరా లో ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత మనది అధికారులతో సమన్వయం చేయడానికి ఈ అంశం మీద ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నాం.ప్రభుత్వం పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో మంచి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి మనమంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాం.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి బడి బాట కార్యక్రమంలో భాగంగా అడ్మిషన్ల సంఖ్య పెంచేలా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటెల చర్యలు తీసుకోవాలికోహెడ మండలంలో ప్రతి గ్రామంలో ఆర్వీఏం మెడికల్ కాలేజీ ద్వారా హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నాం అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి.గ్రామాల్లో ప్రతి బూత్ లో బిఎల్ఏ నియమించాలి ఓట్ల సవరణ సర్ ద్వారా బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారు.తొలగించే ఓట్లు జాగ్రత్తగా పరిశీలించారు దొంగ ఓట్లు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకోవాలి.ఈ సమావేశంలో గ్రామాలు వేరు వేరుగా కూర్చొని సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామాల సమస్యలు,పెండింగ్ పనులు అంశాలు చెప్పడంతో పాటు ఐదు అంశాలపై ఐదుగురు సభ్యులతో కమిటీ ఇవ్వాలి.గ్రామాల్లో,మండలాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలిప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# జాప్యాన్ని ఉపేక్షించం...ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచండి

**-అధికారులకు మంత్రి పొంగులేటి స్పష్టీకరణ**




రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కింద చేపట్టే గృహ నిర్మాణాలతోపాటు ‘భూ భారతి’ సమస్యల పరిష్కరించేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక సమీక్షలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే గురువారం రాష్ట్ర రాజధానిలో హిమయత్ నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయించాలని, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలేవైనా ఉంటే సత్వరం పరిష్కరించాలన్నారు. అలాగే భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారాలకు పాటుపడాలన్నారు. ప్రజాప్రతినిధుల వద్దకు లేదా అధికారుల వద్దకు వచ్చే ఈ శాఖలకు సంబంధించిన సమస్యలు సత్వరం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక నుంచి సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని ఉపేక్షించబోమని పొంగులేటి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పథకాలతోపాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఆయా జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్..

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి నిర్వహించనున్న విద్యాశాఖ వారోత్సవాలను సమర్ధవంతంగా, ఘనంగా నిర్వహించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా అధికారులను ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ, ఏడు రోజులపాటు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం మూడవ రోజున జిల్లాలోని సర్పంచ్‌లతో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించి, విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు.పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థుల కోసం సెలవుల్లో జిల్లాలో రెండు కేంద్రాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఈ శిక్షణకు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వచ్చే విద్యా సంవత్సరంలో అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందాలను ఏర్పాటు చేసి పాఠశాలలను తనిఖీ చేయడం ద్వారా గుణాత్మక విద్యను పెంపొందించాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి మానివేసిన విద్యార్థులను తిరిగి బడికి హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వర్క్‌సైట్‌లు ఉన్న ప్రాంతాల్లో వర్క్‌సైట్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని జిల్లా, మండల స్థాయిలో ఘనంగా నిర్వహించాలని సూచించారు.పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పెండింగ్‌లో ఉన్న టాయిలెట్ నిర్మాణాలను పూర్తి చేయాలని, ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా పెయింటింగ్‌లు, ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.రానున్న విద్యా సంవత్సరంలో సమగ్ర శిక్ష ఆర్థిక లావాదేవీలను స్పర్శ పోర్టల్‌కు బదిలీ చేయనున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సమన్వయకర్తలు వేణుగోపాల్, రాఘవేందర్, ౨+జుఔ×ణజ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ పాల్గొన్నారు.

# శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలకు అన్ని రకాల వసతులు:

**-మంత్రి పొన్నం ప్రభాకర్**

**నాణ్యమైన విద్య అందించడానికి ప్రయత్నం చేస్తాం:**

**-ఉపకులపతి ఆచార్య ఉమేష్**



కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ఉమ్మాపూర్‌లో సర్వే నెంబర్ 132/1 లో నిర్మించనున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణాలకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ స్థల పత్రాలను శాతవాహన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ కి రిజిస్ట్రార్ సతీష్ కుమార్ పెద్దపల్లి కి అధికారికంగా అందజేస్తూ హుస్నాబాద్‌లో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల మంజూరు కాగా, భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని ఈరోజు స్థలాన్ని విశ్వవిద్యాలయానికి అందజేస్తున్నామని, త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని

విద్యార్థుల కోసం ఆధునిక హాస్టల్ భవనాలు నిర్మించబడతాయని, అన్ని వసతులతో కూడిన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటవుతుందని, గ్రామీణ ప్రాంతంలోని ప్రశాంతమైన వాతావరణంలో ఈ విద్యాసంస్థ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, దీని అభివృద్ధికి

ప్రభుత్వం తరపున, స్థానిక ప్రజా ప్రతినిధిగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకున్నామని మంత్రి స్పష్టం చేస్తూ విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి, ఇంజనీరింగ్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సాంకేతిక కళాశాలలతో పాటుగా నాణ్యమైన విద్య అందించడానికి విశ్వవిద్యాలయం నడుము కట్టిందని దాని కొరకు పరిశ్రమలతో ఎంఓయూ లు కూడా కుదుర్చుకుంటున్నామని విద్యార్థులకు అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడమే మా ధ్యేయమని అన్ని రకాల మౌలిక వసతులను కుదుర్చుకొని మేటి ఇంజనీరింగ్ కళాశాలగా మార్చడానికి ప్రయత్నం చేస్తామని రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ తో కలిసి చెప్పారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన శిశుమందిర్ ఆచార్యులకు సన్మానం



కరీంనగర్ లో స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు ూాజ 2026 పరీక్షల్లో విశేషంగా ఉత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా పాఠశాలలో ఆనందోత్సాహాల నడుమ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సంవత్సరం మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం. అందులో 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించగా, ఉమ్మారెడ్డి నిశ్విత 570 మార్కులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది.ఈ విజయానికి ప్రధాన కారణమైన ఆచార్యులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఆచార్యుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు పాల్గొని ఆచార్యులను అభినందించారు. పాఠశాల భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలను సాధించాలని ప్రధానాచార్యులు మోర రణధీర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, బల్మూరి కరుణాకర్ రావు, మెచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, పోలు సత్యనారాయణ, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుల దేవి, మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కమీషనరేట్ కార్యాలయం లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఏడుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గురువారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఎస్సై ఏ. సత్యనారాయణ, సిఎస్బి నుండి ఎస్సై డి. శ్రీనివాస్,ఏ ఆర్ విభాగం నుండి సర్దార్ భగవాన్ సింగ్, మానకొండూరు పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై ఖాజా జమాలుద్దీన్, ఏఆర్ విభాగం నుండి ఏఆర్ ఎస్సై పి. లక్షయ్య, కొత్తపల్లి పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై హెచ్ వెంకటరమణ, ఏఆర్ అట్టాచ్డ్ హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి లు పదవీ విరమణ పొందారు.

?కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డిసీపీ మాట్లాడుతూ. అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.

అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఏడుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శు భాకాంక్షలు తెలిపారు.

?ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ సంక్షేమం కిరణ్ కుమార్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్, ఆర్ ఎస్సై తిరుపతి మరియు ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఆశిష్ సాంగ్వాన్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశం మందిరం లో అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన కమిటి సభ్యులతో సమావేశం
నిర్వహించి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు

**252 జి ఓ ప్రకారం**

అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరగాలని తెలిపారు.

**ఈ సందర్భంగా**

అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి, ఈ నెల 30 వరకు ముగియనున్న
అక్రిడిటేషన్ కాలపరిమితిని వచ్చే నెల మే 31 వరకు పొడిగించినట్లు తెలిపారు.
ఈ సమావేశంలో ఞూ=ూ, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఫిన్లాండ్ సందర్శించిన ఉపాధ్యాయురాలిని అభినందించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ విద్యాశాఖ ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా ఫిన్లాండ్‌ను సందర్శించిన గాంధారి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు భవాని ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అభినందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు భవాని, ఫిన్లాండ్‌లోని విద్యా విధానం, విద్యారంగ పరిస్థితులను కలెక్టర్‌కు వివరించారు. అక్కడి పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, మాతృభాషకు ఇచ్చే ప్రాధాన్యత, వృత్తి విద్యకు కల్పిస్తున్న ప్రోత్సాహం గురించి తెలియజేశారు.ఫిన్లాండ్‌లో అమలవుతున్న ఉత్తమ విద్యా విధానాల్లో కొన్నింటినైనా జిల్లాలోని పాఠశాలల్లో అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు వినూత్న విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్ పాల్గొన్నారు..



## అందంగా ఉంటే సరిపోదు..: ప్రియాంక చోప్రాపై కొరియోగ్రాఫర్ ఫైర్

'రామ్-లీలా'లో వైట్ డ్రెస్‌లో 'రామ్ చాహే లీలా' అంటూ ప్రియాంక చోప్రా చేసిన డ్యాన్స్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. 'దోస్తానా'లో దేశీ గర్ల్ అంటూ స్టెప్‌లతో అదరగొట్టారు. అంత గొప్పగా డ్యాన్స్ వేసే ప్రియాంక కెరీర్ ఆరంభంలో మాత్రం ఈ విషయంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అనుభవాన్ని పంచుకున్నారు. కొరియోగ్రాఫర్ రాజు ఖాన్ తనపై అందరిముందే కోప్పడ్డారని తెలిపారు.

"నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో డ్యాన్స్ విషయంలో చాలా ఇబ్బందిపడ్డాను. ఒకవైపు స్టెప్స్ వేస్తూ.. కళ్లతో ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడం కష్టంగా అనిపించేది. వీటితో పాటు నా పక్కన కోస్టార్‌కు మ్యాచ్ అయ్యేలా స్టెప్స్ వేయడం అసాధ్యంలా అనిపించేది. ఒకేసారి ఇన్ని పనులు ఎలా చేయాలని కంగారుగా ఉండేది. సౌత్ ఆఫ్రికాలో ఒక పాట చిత్రీకరణ సమయంలో కొరియోగ్రాఫర్ రాజు ఖాన్ నాపై అందరి ముందు అరిచారు. నా డ్యాన్స్‌పై అసహనం వ్యక్తంచేస్తూ మైక్ విసిరేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. 'అందంగా ఉంటే సరిపోదు.. నటిగా రాణించాలంటే డ్యాన్స్ కూడా రావాలి. వెళ్లి నేర్చుకుని రా..' అని అరిచారు. దీంతో నేను పట్టుదలతో నేర్చుకున్నా. రోజుకు ఆరు గంటల పాటు కత్రినా కైఫ్‌తో కలిసి ప్రాక్టీస్ చేశా" అని కెరీర్ తొలినాళ్లను ప్రియాంక గుర్తుచేసుకున్నారు.

ప్రస్తుతం ప్రియాంక చోప్రా 'వారణాసి'లో నటిస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు (ఘుష్ట్రవంష్ట్ర ఘుఎబ) హీరోగా ఈ సినిమా రానుంది. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో 'వారణాసి' విడుదల కానుంది. 'ఆర్ఆర్ఆర్'లో నాటు నాటు పాటలాగా.. ఈ సినిమాలో కూడా డ్యాన్స్‌కు అవకాశం ఉండే పాట ఉండాలని తాను రాజమౌళిని రిక్వెస్ట్ చేసినట్లు ప్రియాంక గతంలో తెలిపారు.

## అందుకే 'టాక్సిక్' మళ్లీ వాయిదా




కథానాయకుడు యశ్ నుంచి రానున్న కొత్త చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ విత్ గ్రోన్ అప్స్' మరోసారి వాయిదా పడింది. ఇది జూన్ 4న థియేటర్లలోకి రావాల్సి ఉండగా.. ఇప్పుడా తేదీకి దీన్ని తీసుకురావట్లేదని యశ్ సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌ని దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలియజేశారు. "కొన్ని చిత్రాలు అసలు మనమెందుకు సినిమాల్ని ప్రేమించామో గుర్తు చేస్తాయి. నాకీ 'టాక్సిక్' అలాంటి ఓ ప్రయాణమే. దీనికి ఇటీవల సినిమాకాన్‌లో దక్కిన ఆదరణ చూశాక.. ఇది ప్రపంచవ్యాప్తంగా అందరికీ చేరాల్సిన చిత్రమని అర్థమైంది. దీనికోసం ప్రస్తుతం అంతర్జాతీయంగా పంపిణీ, భాగస్వామ్యాల్ని కాంటాక్ట్ అవుతున్నాం. ఈ నేపథ్యంలోనే మా చిత్రాన్ని గతంలో ప్రకటించినట్లుగా జూన్ 4న విడుదల చేయలేకపోతున్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన తదుపరి విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం. ఇప్పటికే దీని చిత్రీకరణ పూర్తయింది. నటుడిగా, నిర్మాతగా భారతీయ చిత్ర పరిశ్రమ గర్వపడే లాంటి చిత్రం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నా. కొన్ని కథలకు ఓపిక అవసరం. మీకు అద్భుతమైన సినిమా అందిస్తానని మాటిస్తున్నా" అని యశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకి గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. దీన్ని ఇది వరకు మార్చిలో విడుదల చేయాలని భావించగా.. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా జూన్‌కి వాయిదా వేశారు. ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో ఒకేసారి విడుదల చేయాలన్న లక్ష్యంతో మరోసారి వాయిదా వేశారు.

## సీవీ ఆనంద్‌కు చిరంజీవి శుభాకాంక్షలు




తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్‌కు అగ్ర కథానాయకుడు చిరంజీవి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆనంద్ నాయకత్వంపై తనకున్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. "తెలంగాణ డీజీపీగా నియమితులైనందుకు సీవీ ఆనంద్‌కి నా హృదయపూర్వక అభినందనలు. అత్యంత కీలకమైన బాధ్యత ఇప్పుడు మీ భుజస్కంధాలపై ఉంది. మీ అంకితభావం, చిత్తశుద్ధితో ఈ బాధ్యతను మీరు ఉన్నతంగా నిర్వర్తిస్తారని నాకు నమ్మకం ఉంది. ఈ కొత్త బాధ్యతల నిర్వహణలో మీరు మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నా" అంటూ సీవీ ఆనంద్‌తో ఉన్న ఫొటోను చిరు పంచుకున్నారు.

### ధురంధర్.. ఇక 'ప్రళయ్'..

## రణ్‌వీర్ కొత్త సినిమాపై క్లారిటీ



'ధురంధర్ 2' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు నటుడు రణ్‌వీర్ సింగ్ . ఈ సినిమా హిట్ తర్వాత గతంలో అంగీకరించిన కొన్ని సినిమాల నుంచి ఆయన వైదొలుగుతున్నారంటూ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 'ప్రళయ్' టీమ్ స్పందించింది. ఆయన ఈ సినిమా నుంచి వైదొలగలేదని స్పష్టం చేసింది. రణ్‌వీర్ సింగ్ హీరోగా జై మెహతా తెరకెక్కిస్తున్న చిత్రమిది. వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు కూడా ఇటీవల ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో టీమ్ స్పందిస్తూ.. "రణ్‌వీర్, జై ఇద్దరూ 'ప్రళయ్' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. నిరంతరం చర్చలు జరుపుతూ స్క్రిప్ట్‌ను లాక్ చేశారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడని ఓ భారీ అద్భుతాన్ని తెరపై ఆవిష్కరించేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది. ఆగస్టులో 'ప్రళయ్' షూటింగ్ ప్రారంభమవుతుంది" అని వెల్లడించింది. దీనికోసం హిందీ చిత్రాలలో మునుపెన్నడూ చూడనివిధంగా ఓ ప్రపంచాన్ని నిర్మించనున్నామని చిత్రబృందం తెలిపింది. ఇక 'ప్రళయ్' విషయానికి వస్తే.. ప్రముఖ బాలీవుడ్ నిర్మాత హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గతంలో ఆయన 'స్కామ్ 1992', 'లూటేరే' వంటి వెబ్‌సిరీస్‌లకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఇక, రణ్‌వీర్ 'డాన్ 3' నుంచి వైదొలిగినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా (ఙశీఅ 3) నుంచి వెళ్లిపోయినందుకు దర్శకుడికి ఆయన రూ.10 కోట్లు తిరిగి ఇచ్చేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరిగింది. అయితే, దీనిపై ఇంకా అధికారిక స్పందనేదీ రాలేదు.

## 20 ఏళ్లైనా.. ప్రత్యేకం ఆ ఫొటో!



వైవిధ్యమైన చిత్రాలలో ప్రయోగాత్మక పాత్రలతోనే సినీప్రియులకు గుర్తుండిపోయే కథానాయిక కంగనా రనౌత్. ఉత్తరాదితోపాటు దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితమైన ఈ తార చిత్రపరిశ్రమలోకి వచ్చి రెండు దశాబ్దాలు పూర్తి చేసుకుంది. తాజాగా ఈ విషయాన్ని కంగన ఇన్‌స్టాలో ప్రస్తావిస్తూ.. తన సినీ ప్రయాణం ఎక్కడ మొదలైందో అభిమానులతో పంచుకుంది. తన జీవితాన్ని మార్చేసిన ఫొటో అని పేర్కొంటూ తన తొలి పోర్ట్‌ఫోలియో షూట్‌కు సంబంధించిన చిత్రాల్ని పోస్ట్ చేసింది. తన కెరీర్‌ను గుర్తుచేసుకుంటూ.."ఈరోజు నేను చిత్రసీమలో 20ఏళ్లు పూర్తి చేసుకున్నాను. ఇది జతిన్ కంపాని రూపొందించిన నా మొదటి పోర్ట్‌ఫోలియో. దీనివల్లే నాకు 'గ్యాంగ్‌స్టర్'లో సిమ్రాన్ పాత్ర పోషించే అవకాశం లభించింద"ని రాసుకొచ్చింది. 2006లో విడుదలైన 'గ్యాంగ్‌స్టర్' చిత్రానికి అనురాగ్‌బసు దర్శకత్వం వహించారు. ఈ రొమాంటిక్ థ్రిల్లర్‌లో కంగన.. ఇమ్రాన్ హష్మీకి జోడిగా నటించింది.

### ఆయన చేసిన సేవలను గుర్తుపెట్టుకోండి..

## 'కేడీ' పాట వివాదంపై కిచ్చా సుదీప్ కామెంట్స్



ఓ పాట వివాదాస్పదం కావడంతో వార్తల్లో నిలిచిన కన్నడ సినిమా 'కేడీ: ది డెవిల్' ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కిచ్చా సుదీప్ కీలక పాత్రలో నటించారు. తాజాగా ఆయన ఈ పాట వివాదం గురించి ప్రస్తావిస్తూ దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. బెంగళూరులో జరిగిన మీడియా సమావేశంలో సుదీప్ మాట్లాడుతూ.. విమర్శలు చేసేటప్పుడు ఆ వ్యక్తి గతంలో చేసిన మంచిని కూడా గుర్తుంచుకోవాలని కోరారు. దర్శకుడిని వ్యక్తిగతంగా కించపరచడం సరికాదని అభిప్రాయపడ్డారు."ప్రేమ్ గతంలో ఎన్నో ఎమోషనల్ సాంగ్స్ చేశారు. ముఖ్యంగా తల్లి ప్రేమ నేపథ్యంలో మనల్ని మన తల్లిదండ్రులకు దగ్గర చేసే అద్భుతమైన పాటలెన్నో రూపొందించారు. వాటిని మనం లూప్‌లో విన్నాం. కర్ణాటక బయట ఉన్నవారికి కన్నడ సినిమాకు ఆయన చేసిన సేవ గురించి తెలియకపోవచ్చు. అందుకే వారు విమర్శలు చేస్తున్నారు. ఇక్కడి వారు ఆయన చేసిన సేవలను గుర్తుపెట్టుకోవాలి. నేను ఈ పాటలో తప్పు లేదని అనడం లేదు. కొన్నిసార్లు కొన్ని విషయాలు అనుకున్నట్లుగా జరగవు. అది సహజం. సోషల్ మీడియా అనేది అభిప్రాయాలను పంచుకోవడానికి వేదిక కావచ్చు. కానీ ఒక వ్యక్తిని ఇంత చిన్నచూపు చూడటం సరైన పద్ధతి కాదు. మనవాళ్ల పైనే మనం ఇంత కఠినంగా ఉండటం అవసరమా? దయచేసి ఇలా విమర్శించకండి. ఇది నా అభ్యర్థన మాత్రమే" అని అన్నారు.ధ్రువ్ సర్జా హీరోగా నటించిన సినిమా ఇది. ఇందులోని 'సర్సే నిన్నా సెరగా సర్సే' అంటూ సాగే కన్నడ సాంగ్‌తోపాటు.. ఇతర భాషల్లో డబ్ చేసిన పాటనూ ఇటీవల విడుదల చేశారు. ప్రధానంగా హిందీ వెర్షన్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో అన్ని ప్లాట్‌ఫామ్స్ నుంచి ఆ పాటను తొలగించారు.

# మెడికల్ మాఫియా అక్రమాలపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్





**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, ఏప్రిల్ 30;**
పల్నాడు జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియా అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవ్ఎఫ్) పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహంకాళి సుబ్బారావు,సుభాని మాట్లాడుతూ జిల్లాలో ఈ మధ్యకాలంలో హాస్పిటల్స్ మరియు కొంతమంది మెడికల్ స్టోర్లు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, ధనార్జనే ధ్యేయంగా నకిలీ మందులు అమ్ముతున్నారని, ఈ విషయం డ్రగ్స్ అధికారులకు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారని వారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజారోగ్యాన్ని సేవగా భావించకుండా వ్యాపారంగా మార్చి దోపిడికి పాల్పడుతున్నారని వారన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా చేసుకొని అవసరానికి మించిన బిల్లులు వేయటం, అవసరంలేని పరీక్షలు మరియు చికిత్సలు చేయించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతిస్తున్నారు. ఇక మరోవైపు జిల్లాలో కొంతమంది మెడికల్ స్టోర్లు చట్టాలను పక్కనపెట్టి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తుమందుల విక్రయం, అనుమతి లేని అబార్షన్ మాత్రల రహస్య అమ్మకాలు, లైసెన్స్ లేకుండా మెడికల్ షాపులు నిర్వహణ వంటి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితి సాధారణ ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. కాబట్టి ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. లైసెన్స్ లేని మెడికల్ స్టోర్లను తక్షణమే సీజ్ చేయాలని, అన్ని మెడికల్ షాపులు, ప్రైవేట్ హాస్పిటల్స్ పై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, మెడికల్ షాపులో రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే దానిపై అధికారులు పరిశీలన చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మల్లిఖార్జున, నాగరాజు, బొంత పృథ్వి, కె.దుర్గా, జగదీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంథాలయంలో ఘనంగా మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 30.**
పూళ్ళ శ్రీ తోట వెంకటరామయ్య మెమోరియల్ శాఖ గ్రంథాలయంలో మహాకవి శ్రీశ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు జన్మదినవేడుకలుగురువారంఘనంగానిర్వహించబడ్డాయి. ప్రస్తుతం గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.తెలుగు సాహితీ ప్రపంచంలో విప్లవ కవిగా, హేతువాదిగా, నాస్తికుడిగా తన రచనలతో సమాజంలో నవ చైతన్యాన్ని నింపిన శ్రీశ్రీ సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. 1910 ఏప్రిల్ 30న జన్మించిన ఆయన, తెలుగు కవిత్వానికి ఒక కొత్త దిశను చూపించారని, ఆయన రాసిన 'మహాప్రస్థానం' నేటికీ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ స్పెషలిస్ట్ రిసోర్స్ పరశురాం మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు శ్రీశ్రీ వంటి గొప్ప కవుల జీవిత విశేషాలను తెలుసుకోవాలని, వారి సామాజిక స్పృహను అలవర్చుకోవాలని సూచించారు.
మహిళా సంరక్షణ కార్యదర్శి పి. లక్ష్మీ సుజన మాట్లాడుతూ... గ్రంథాలయాల్లో ఇటువంటి వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు మన సాహితీ సంపదపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.వేసవి విజ్ఞాన శిబిరానికి హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాకవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీ ప్రసిద్ధ కవితలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఏటా ఏప్రిల్ 30న ఆయన జయంతిని నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోందని గ్రంథాలయ నిర్వాహకులు తెలిపారు.

# ఇన్చార్జిల పాలనలో ఒంటిమిట్ట మండలం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30:**
కీలకమైన తాహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో పనిచేసే విఆర్ఓపంచాయతీకార్యదర్శులు పోస్టుల ఖాళీలు ఉండడంతో ఇంచార్జిల పాలన ఒంటిమిట్ట మండలంలో కొనసాగుతోంది. దీంతో ఇన్చార్జిలతో పరిపాలన పడకేస్తోంది. ఒంటిమిట్ట మండలంలో 12 రెవెన్యూ గ్రామాలకు గాను 9 సచివాలయాలు ఉన్నాయి. 9 మంది విఆర్వోలు పనిచేయాల్సి ఉండగా కేవలం నలుగురు మాత్రమే వీఆర్వోలు పనిచేస్తున్నారు 13 పంచాయతీలకు 13 మంది పంచాయతీ కార్యదర్శులు పనిచేయాల్సిందిగా కేవలం 7 మంది మాత్రమే పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క విఆర్ఓ కార్యదర్శులుమూడు నాలుగు పంచాయతీలకు ఇన్చార్జులుగా కొనసాగుతున్నారు. ఇంచార్జ్ వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరుగుతోంది. అందుబాటులో వీఆర్వోలు




పంచాయతీ కార్యదర్శులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
సుమారు 6 నెలలుగా వీఆర్వో పంచాయతీ కార్యదర్శి పోస్టులు ఖాళీ ఉండగా ఉన్నతాధికారులు భర్తీ చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఖాళీ అయిన వీఆర్వో పంచాయతీ కార్యదర్శి పోస్టులు భర్తీ చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# నాగార్జునసాగర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మార్పు
# ఆలపర్తి జలజ నూతన ప్రిన్సిపల్ గా నియామకం



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 30**
ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, నాగార్జున సాగర్ లో ప్రిన్సిపల్ పదవి మార్పు జరిగింది. ప్రస్తుత ప్రిన్సిపల్ ఎన్. సరోజిని 30-04-2026 మధ్యాహ్నం పదవి విరమణ పొందారు.
వారి అమూల్యమైన సేవలను కళాశాల సిబ్బంది ఈ సందర్భంగా అభినందించారు. ఏపీ ఆర్ఈఐ సొసైటీ (ఆర్) ఉత్తర్వుల మేరకు సీనియర్ జూనియర్ లెక్చరర్ (కెమిస్ట్రీ)గా పనిచేస్తున్న ఆలపర్తి జలజ ను నూతన ప్రిన్సిపల్ (ఎఫ్ ఏ సి)గా నియమించారు.
ది 30-04-2026 మధ్యాహ్నం కళాశాల ప్రిన్సిపల్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆలపర్తి జలజ మాట్లాడుతూ, "విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి మరియు కళాశాల అభివృద్ధికి కట్టుబడి కృషి చేస్తాను" అని తెలిపారు.

# మహమ్మదాబాద్ అర్ధకోర వర్షానికి మెయిన్ రోడ్డు లో మురికి నీరు నిలువ



**జనసముద్రం న్యూస్ 30/04/2026**
ఆమడగూరు మండలంలో మహమ్మదాబాద్ గ్రామంలో బీసీ కాలనీలో మసీదు వెనకాల ఎస్ఎల్వి సప్లై దగ్గర ఆంజనేయస్వామి గుడి పక్కన కమతం విశ్వనాథ ఇంటి ముందర భారీగా మురుకులు తినడం జరిగింది అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని కమతం విశ్వనాథ్ వీధి ప్రజలు తెలిపారు కమతం విశ్వనాథ్ మాట్లాడుతూ మాకు చిన్న పిల్లలు ఉన్నారు ముసలి వాళ్లు ఉన్నారు పెద్దలు ఉన్నారు కాళ్ళు చేయ జారిపడితే వారి ఆరోగ్య విషయం ఏమవుతది అని అనారోగ్యాలు గురవుతామని కావున సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని మండల అధికారులు అయినా మా సమస్యలు పరిష్కారం చేయాలని విశ్వనాథ వీధి ప్రజలు బాధపడుతూ తెలియజేశారు

# రైతులకు సాగు కార్డుల ఆవశ్యకతపై అవగాహన సదస్సు

## కౌలు చేసుకునే ప్రతి రైతు కూడా క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డ్ ( సిసిఆర్సి) గుర్తింపు సర్టిఫికెట్స్ తప్పనిసరి ఉండాలి.

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 30**
ఎమ్మిగనూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో మండల వ్యవసాయాధికారి శివశంకర్, గ్రామ రెవెన్యూ అధికారి (VRO) బసవరాజు, ఎంపీఈఓ అనూష, ఏఈఓ నరసింహారావు ల ఆధ్వర్యంలో క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డు (సిసిఆర్సి)కి సంబంధించిన రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి శివశంకర్, వెంకటాపురం గ్రామ రైతులు మరియు ప్రజలు హాజరయ్యారు..
ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శివశంకర్ మాట్లాడుతూ కౌలు రైతులు సాగుదారులు బ్యాంకుల నుండి సులభంగా పంట రుణాలు పొందడానికి అలాగే ప్రభుత్వం అందించే ఉచిత పంటల భీమా, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు పొందడానికి ఈ కార్డుల అత్యంత కీలకమని స్పష్టం చేశారు.ఇందులో మరి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ భూమి లేని రైతులకు కనీసం ఒక ఎకరా కౌలు చేస్తూ ఉంటే అటువంటి రైతులకు అన్నదాత





సుఖీభవ పథకం కూడా వర్తించును. ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా వర్తిస్తాయి, అతివృష్టి (సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే కాలం), అనావృష్టి (సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే కాలం) కూడా వస్తే వాటికి సంబంధించిన పంట నష్టపరిహారం కూడా రైతులకు ఇవ్వబడును, కావున భూమిని కౌలు చేసుకునే ప్రతి రైతు కూడా ఈ క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డు తీసుకొవాలి ఈ కార్డు సమయం 11 నెలల వ్యవధి ఉంటుంది. భూ యజమాని సంతకంతో పని లేకుండా సాగులో ఉన్న వాస్తవ రైతుకు ఈ కార్డు ద్వారా హక్కులు కలుగుతాయి అని ఆయన వివరించారు. ఈ కార్డు ద్వారా భూ యజమానికి ఎటువంటి నష్టము ఉండదు, కావున కౌలు చేసుకునే ప్రతి రైతు కూడా విధిగా ఈ క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డులు తీసుకోవాలని గ్రామ సభలో రైతులకు అవగాహన కల్పించడమయినది.కార్యక్రమంలో పాల్గొన్నవారు
మండల వ్యవసాయాధికారి ఎం శివశంకర్, గ్రామ రెవెన్యూ అధికారి బసవరాజు, ఎంపీఈఓ అనూష, ఏఈఓ నరసింహారావు మరియు వెంకటాపురం గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు

# కుంట పడిపోతున్న రైతన్న పొలం సర్వే పనులు.

- మండల రెగ్యులర్ సర్వే లేక... తీవ్ర ఇక్కట్లులలో రైతన్నలు.
-తాత్కాలిక సర్వే అధికారులు -ఎప్పుడు వస్తారు ,ఎప్పుడు పోతారో తెలియదన్న రైతన్నలు.
-ఫోన్ చేసిన స్పందించని సర్వే అధికారులు.
-మండలానికి రెగ్యులర్ సర్వే నియమించండి మహాప్రభు.

**కుందుర్పి ఏప్రిల్ 30,జనసముద్రం న్యూస్ ;**
మండలానికి కొన్ని నెలలుగా రెగ్యులర్ సర్వేయరు అధికారి వారు లేరు. దీంతో రైతుల సర్వే పనులు పరిష్కారం కాక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఇంచార్జ్ గా ప్రక్క మండల సర్వే అధికారులు పనిచేసేవారని రైతులు విలేఖరికి తెలిపారు.
మీరు కూడా సక్రమంగా రాకపోగా. వచ్చినా ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు తెలియక, ఫోన్ చేసిన రైతులు సర్వే పనుల నిమిత్తం సర్వే అధికారులు స్పందించడం లేదని పలువురు రైతులు, తూముకుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఈ ,గోపాల్ గురువారం సీనియర్ విలేకరులతో వాపోయారు. ఇంతకుముందు సెట్టూరు మండల సర్వే కుందుర్పి మండలానికి ఇన్చార్జి అధికారిక



కొనసాగే వారు. ప్రస్తుతం కంబదూరు మండలానికి చెందిన సర్వే రాధికారిని కుందుర్పి మండల ఇన్చార్జి సర్వేయర్ గా పనిచేసేవారు. రైతులకు పొలంలో విస్తీర్ణం పొలం తగ్గిన, ఫీల్డ్ స్కెచ్ లు, కోసం పొలం నాలుగు దిశలో హద్దులు ఏర్పాటు చేసే రాళ్ల పాతడం, గట్లు వేసుకోవడానికి, సబ్ డివిజన్ సర్వేలు చేయడం, వివాదాస్పదం రైతులు పొలాలు హద్దులు కొలతలు కొలిచే సర్వే అధికారులును వేయాల్సి ఉంది. తద్వారా తాసిల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ గా రెగ్యులర్గా లేకపోగా రైతులు కొంతమంది కార్యాలయం చుట్టూ పని పాట వదులుకొని తిరిగి పడికాపులు కాస్తు వీరు రాకపోగా రైతులు నిరాశలతో నిశృహలతో తెల్ల ముఖం చాటేసి చేసేదేమీ లేక మౌనంగా తిరిగి వెళ్ళిపోతున్నారు. ఫలితంగా పొలం సర్వే పనులు పరిష్కారానికి నోచుకోక రోజు రోజుకు సర్వే పనులు కుంటిపడిపోతున్నాయి. సర్వే పనుల నిమిత్తం రైతులు చలానాల తీసి రైతన్న సర్వే అధికారి కోసం నిత్యం ఎదురుచూపులు చూస్తున్నారు. అసలే కుందుర్పి మండలంలో భూ సమస్యలు వివాదం చోటు చేసుకున్నవి అనేకం సమస్యలు కలవు. ఇన్చార్జ్ సర్వేర్లతో సర్వే పనులను ముందుకు సాగడం లేదని ప్రజలు రైతులలో బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. అంతే కాకుండా ఏమైనా సరే పనులు సకాలంలో గా పరిష్కారం కాకపోగా , రైతులు తాసిల్దార్ కార్యాలయం చెప్పి తిరిగి తిరిగి ఇసుక చెందుతున్నారు.దింతో ప్రభుత్వంపై ప్రజలు రైతులకును చెడ్డ పేరు మూటగట్టుకునేలా అవకాశంఉందనిరైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్ జిల్లా సర్వతోన్నాధిరి వెంటనే స్పందించి కుందుర్పి మండలానికి రెగ్యులర్ సర్వే అధికారిని నియమించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి మాచర్ల ఎమ్మార్పీఎస్ డిమాండ్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 30 ;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల దానియేలు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరియు మాచర్ల రూబేను మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ బొల్లెద్దుల మరియ బాబు మాదిగ మాచర్ల పట్టణ అధ్యక్షులు దళిత క్రైస్తవుల సమస్యలపై గంభీరంగా స్పందిస్తూ, వారికి న్యాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గట్టిగా కోరారు. మత మార్పిడి కారణంగా దళితులు తమ రాజ్యాంగబద్ధ హక్కులను కోల్పోవడం అత్యంత అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలో దళిత క్రైస్తవ సమైక్య కమిటీని నిర్ణయించటానికి ఒక్క నిర్ణయించారు వివిధ ప్రజా సంఘాలు దళిత సంఘాలు క్రైస్తవ సంఘాల నుంచి కమిటీని ఎన్నిక చేసుకొని పద్మశ్రీ కృష్ణ మాదిగ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకొని పోవటానికి కృషి చేస్తున్నట్లు వాళ్లు తెలిపారు.
మాచర్ల దానియేలు మాదిగ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం సమానత్వానికి హామీ ఇస్తుందని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దళిత క్రైస్తవులు ద్వంద్వ వివక్షను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు కుల ఆధారిత వివక్ష కొనసాగుతూనే ఉండగా, మరోవైపు ఎస్సీ వర్గానికి సంబంధించిన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు వారికి అందకుండా పోతున్నాయని అన్నారు.
మాచర్ల రూబేను మాదిగ మాట్లాడుతూ... మతం మారినంత మాత్రాన సామాజిక పరిస్థితులు మారవని, గ్రామీణ ప్రాంతాల్లో దళిత క్రైస్తవులు ఇంకా అణచివేతకు గురవుతూనే ఉన్నారని వివరించారు. శ్మశాన వాటికలు, పంచాయతీ



హక్కులు, సామాజిక గౌరవం వంటి అంశాల్లో కూడా వారికి వివక్ష కొనసాగుతూనే ఉందని తెలిపారు. అదే సమయంలో, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ఇప్పటికే అనేక కమిషన్లు, న్యాయస్థానాలు సూచనలు చేసినప్పటికీ, ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరం అని విమర్శించారు. ఈ అంశంపై సమగ్ర అధ్యయనం చేసి వెంటనే చట్టసభలో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమానికి మాచర్ల పట్టణ అధ్యక్షుడు బొల్లెద్దుల మరియా బాబు మాదిగ అధ్యక్షత వహించారు.

**ఎమ్మార్పీఎస్ ప్రధాన డిమాండ్లు:**
1) దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో తక్షణమే చేర్చాలి
2) విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి
3) ప్రత్యేక ఉపాధి, ఆర్థిక అభివృద్ధి పథకాలు అమలు చేయాలి
3) వివక్షను నిరోధించే కఠిన చట్టాలు తీసుకురావాలి
4) కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన విధాన ప్రకటన చేయాలి

ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరిస్తూ, తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు.. భారీ ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అవసరమైతే దేశవ్యాప్త స్థాయిలో ఉద్యమాన్ని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్లో పలువురు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తీగల కోటి మాదిగ, మాచర్ల కార్తిక మాదిగ, మాచర్ల సుధీర్ మాదిగ, బుడిగ బాబు మాదిగ, ఆలేటి ధనుష్ మాదిగ, మాచర్ల సాగర్ మాదిగ, మాచర్ల రత్న తేజ మాదిగ, బొల్లెద్దుల రాజేష్ మాదిగ, ఆదిరాల చిన్ని మాదిగ, బుల్లెట్ల శివ మాదిగ, మాచర్ల పవన్ మాదిగ, గంగవరపు దయా మాదిగ, ఇంకా పలువురు ముఖ్య నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దళిత క్రైస్తవులకు సమాన హక్కులు కల్పించడం సమాజ సమగ్ర అభివృద్ధికి అవసరమని వారు పేర్కొన్నారు.
"మతం మారినా మనుషుల జీవితాలు మారవుడ హక్కులు మాత్రం కోల్పోవడం ఎందుకు?" అనే ప్రశ్నను ఎమ్మార్పీఎస్ ఈ సందర్భంగా లేవనెత్తింది.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## జనాభా లెక్కలకు సహకరించండి

### మే1 నుండి 30 వరకు జరిగే జనగణన ప్రక్రియకు గృహస్తులు సహకరించండి:ఉఎంపీడీవో మనోజ్





**ఉంగుటూరు జన సముద్రం ప్రతినిధి ఏప్రిల్ 30:**
రేపటి నుండి ప్రారంభమయ్యే జనాభా లెక్కలకు సహకరించండి. మే ఒకటో తేదీ నుంచి మే 30 తేదీ వరకు జరిగే జనాభా లెక్కల్లో భాగంగా గృహాలు, గృహాలలో ఉండే కుటుంబాల సర్వేకి ప్రజల సహకరించాలని ఉంగుటూరు ఎంపీడీవో జి ఆర్ మనోజ్ కోరారు.
ఉంగుటూరు గ్రామపంచాయతీ సమీపంలోని కమ్యూనిటీ హాల్లో జరిగిన జనాభా లెక్కల సేకరణ అధికారులు, పర్యవేక్షకులుకు నిర్వహించిన ఆఖరి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
**ఈ సందర్భంగా ఎంపీడీవో మనోజ్ మాట్లాడుతూ :**
జనాభా లెక్కల వివరాలు ఇవ్వవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి ఉందని, ఈ చారిత్రక ఘట్టంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని, ఈ సెంసెస్ నిర్వహణలో మొదటిసారి పాల్గొంటున్న సిబ్బంది బాధ్యతతో, నిబద్ధతతో ఓర్పుతో గృహాలు వివరాలు, కుటుంబాల వివరాలు సేకరించాలని, అదేవిధంగా ప్రతి ఒక్క ఎన్యుమీరేటర్ వద్ద మ్యాపులు గుర్తింపు కార్డులు ఉండాలని అదేవిధంగా వేసవిలో ఈ కార్యక్రమం జరుగుతున్నందున విధి నిర్వహణలో వడదెబ్బకు గురయ్యే పరిస్థితులు తలెత్తకుండా అందరూ ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. సర్వే పూర్తయ్యే వరకు కూడా ఎవరు ఈ విధమైన సెలవులు పెట్టరాదని అనుమతి లేకుండా ఎవరు విధి నిర్వహణకు రాకపోవటం గాని చేయకూడదని అలా చేసిన ఎడల కఠిన మైన శిక్షలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో కూటమి నాయకులు కూడా పాల్గొని ఈ జనాభా లెక్కల్లో భాగంగా నిర్వహించే గృహాలు, గృహంలోని కుటుంబాల సేకరణ సజావుగా జరిగే విధంగా సహకరించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు పర్యవేక్షకులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణన 2027 స్వీయ నమోదు ప్రక్రియలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





- మే 1 నుండి మే 31 వరకు జనగణన ప్రక్రియ కొనసాగుతుంది: ఎమ్మెల్యే యార్లగడ్డ
- దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి జనగణనే బలమైన పునాది
- ప్రతి ఇంటికీ వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలి : యార్లగడ్డ
- ప్రజలందరూ జనగణనను విజయవంతం చేయాలని పిలుపు

**గన్నవరం నియోజవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్**
దేశాభివృద్ధిలో కీలకమైన జనగణన ప్రక్రియకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు. జనగణన 2027లో భాగంగా ప్రభుత్వం కల్పించిన స్వీయ నమోదు అవకాశాన్ని ఆయన స్వయంగా వినియోగించుకున్నారు. విజయవాడ ఎమ్మెల్యే కార్యాలయంలో తహసీల్దార్ శివయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తన కుటుంబ వివరాలను జనగణన పోర్టల్‌లో నమోదు చేశారు.
ఈ సందర్భంగా తహసీల్దార్ స్వీయ నమోదు ప్రక్రియలోని ప్రాముఖ్యతను, వివరాలను నమోదు చేసే విధానాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం సత్కరించి, సెన్సెస్ మెమెంటో అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగణన అనేది కేవలం జనాభా లెక్కల సేకరణ మాత్రమే కాదని, రాబోయే కాలానికి దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించడానికి ఇది ఒక బలమైన పునాది అని అన్నారు. మే1 నుండి ప్రారంభమై మే 31వ తేదీ వరకు కొనసాగే ఈ ప్రక్రియలో భాగంగా, ప్రభుత్వ అధికారులు, ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికీ వచ్చి వివరాలను సేకరిస్తారని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించే అధికారులకు ప్రజలు ఎటువంటి భయం, సంకోచం లేకుండా సరైన సమాచారాన్ని అందించి, ఈ జాతీయ కార్యసాధనలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గన్నవరం నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ చొరవ చూపాలని ఆయన పిలుపునిచ్చారు.

## కోరిన కోర్కెలు తీర్చే గొప్ప మహిమాన్వితుడు అజ్జయ్య స్వామి.
## - సుందరంగా స్వామి వారికి పుష్పాలంకరణ.



**కుందుర్పి ఏప్రిల్, 30, జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలిసిన అజ్జయ్య స్వామికి గురువారం రోజున ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తాదులు భక్తి శ్రద్ధలతో నియమనిష్టితో స్వామివారికి రకరకాల పుష్పాలంకరణ, దీపారాధన భక్తి భావంతో భజనలు చేపట్టారు. ప్రతి సోమవారం, గురువారం, అమావాస్య, పౌర్ణమి రోజున స్వామి వారికి ఐదు రకాల పండ్లు, పాలు పెరుగు, నెయ్యి తో భక్తితో అభిషేకం చేసి మా ఆయురారోగ్యాలతో చల్లగా దీవించాలని మా పిల్లలు విద్యాభ్యాసంతో ఉన్నత శిఖరానికి ఎదగాలని స్వామివారి అనుగ్రహం పొందారు. తద్వారా దుష్టశక్తులను పటాపంచలు చేసే గొప్ప మహిమానితుడని ప్రజల గుండెల్లో గట్టి నమ్మకం. భక్తాదులు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని భక్తాదులుకు స్వామివారు సంతానం లేనివారికి సంతానం భాగ్యం కల్పించి, మా కుటుంబ సమస్యలుకు ఏ ఆటంకం కలిగించకుండా మా పొలం పనులలో వర్షాలు బాగా కురిసి మా పంటలు బాగా పండాలని స్వామివారిని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి తిప్పే స్వామి, భక్తాదులు పాల్గొన్నారు.

## వంకాయలపాటి అర్జున్ రాజశేఖర్ ను అభినందించిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 30;**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్త్ ఫలితాల్లో 600 మార్కులకు గాను 507 మార్కులు సాధించి ప్రతిభ చూపిన మాచర్ల పట్టణానికి చెందిన వంకాయలపాటి అర్జున్ రాజశేఖర్ ను మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టిలో మాణిక్యాలు ఎక్కడో ఉండరని, మన మాచర్ల పట్టణంలోనే ఉన్నారని అర్జున్ రాజశేఖర్ రుజువు చేశాడని, ఇలాంటి విద్యార్థులను మరింత ప్రోత్సహిస్తే ఎన్నో విజయాలను సొంతం చేసుకుంటారని శివారెడ్డి కొనియాడారు.


వంకాయలపాటి అర్జున్ రాజశేఖర్



నవులూరి శివారెడ్డి

## పేదల ఆరోగ్య ప్రదాత జాస్తి వెంకట్


- రూ.15కోట్లతో స్థల సేకరణ, హాస్పటల్ భవన నిర్మాణం...
- హైదరాబాదులో చిన్నారుల గుండెకు రక్షగా జాస్తి వెంకట్ సేవలు...
- తండ్రి జాస్తి సుబ్బారావు బాటలో తనయుడు వెంకట్...
- రేపు సీఎం చంద్రబాబుచే గుడ్లవల్లేరు ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పటల్ ప్రారంభం..













**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.30.**
పేద ప్రజల ఆరోగ్యానికి రక్షణగా ప్రఖ్యాత గాంచిన సువెల్ ఫార్మా అధినేత జాస్తి వెంకట్ ఉంటూ... తన ఉదారతను చాటుకుంటున్నారు. గుడ్లవల్లేరుకు చెందిన స్వర్గీయ జాస్తి సుబ్బారావు(రేషన్ డీలర్) తనయుడు వెంకట్ ఫార్మా రంగంలో దినదిన ప్రవర్ధమానమయ్యారు. దివంగత జాస్తి సుబ్బారావు రేషను డీలర్‌గా ఉన్నపుడే స్థానికంగా పేదలకు తనవంతుగా సేవా కార్యక్రమాలను చేసేవారు. అలాగే ప్రతి వేసవిలో గుడ్లవల్లేరు బస్టాండ్ సెంటర్లో చలి వేంద్రాన్ని దశాబ్దాల కాలం పాటు నిర్వహించి అందరి దాహార్తిని తీర్చారు సుబ్బారావు. తండ్రి సుబ్బారావు బాటలోనే వెంకట్ తన సేవలను కొనసాగిస్తున్నారు.
ఉన్నత శిఖరాలను అధిరోహించినా, జన్మభూమి రుణాన్ని మరువకుండా గ్రామానికి మేలు చేసి... ఊరికి ఉపకారి అయ్యారు జాస్తి వెంకట్. గుడ్లవల్లేరు చిత్రం రోడ్డులో రూ.8కోట్లతో రెండు ఎకరాలను కొనుగోలు చేసి... ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి వితరణగా ఇచ్చారు వెంకట్. హాస్పటల్ భవన నిర్మాణానికి కూడా రూ. 7కోట్లను అందించారాయన. ఈ ఎల్వీ ప్రసాద్ హాస్పటల్‌ను ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గుడ్లవల్లేరుకు రానున్నారు. ఈ హాస్పటల్ నిర్మాణంతో కష్ణాజిల్లాతో పాటు ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఏలూరు, గోదావరి జిల్లాల ప్రజలకు కంటి వైద్య సేవలు అందుతాయి. ఈ హాస్పటల్‌లో సేవలే గాక చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్సలను చేసేందుకు హైదరాబాద్ నిజాం ఆసుపత్రిలో రూ.10కోట్లతో ఒక ప్రత్యేక విభాగాన్ని వెంకట్ తన ఆర్థికసాయంతో ఏర్పాటు చేశారు.

**తండ్రికి తగ్గ తనయుడు వెంకట్**
డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు
గుడ్లవల్లేరులో జాస్తి సుబ్బారావు రేషను డీలర్ గానే ఉంటూ... తనకున్న దానిలో ఎన్నో సేవలను పేద ప్రజలకు అందించేవారు. వేసవి వచ్చిందంటే గుడ్లవల్లేరు బస్టాండ్ వద్ద ప్రయాణీకులతో పాటు వాహన చోదకులు, పాదచారులకు చలివేంద్రాన్ని నిర్వహించేవారు. జాస్తి వెంకట్ ఉన్నత స్థాయికి ఎదిగినా... జన్మభూమిని మరువకుండా రూ.15కోట్ల విలువైన హాస్పటల్‌ను గ్రామ ప్రజలకు అందజేశారు.

**గుడ్లవల్లేరుకే తలమానికం ఎల్వీ ప్రసాద్ హాస్పటల్....**
**పొట్లూరి రవికుమార్, గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ చైర్మన్**
మా గుడ్లవల్లేరుకే ఎల్వీ ప్రసాద్ హాస్పటల్ తలమానికం. ఇలాంటి హాస్పటల్ అనేది విజయవాడ, హైదరాబాదు వంటి మెగా పట్టణాల్లోనే చూశాం. కాని ఒక గ్రామీణ ప్రాంతమైన గుడ్లవల్లేరుకు ఈ హాస్పటల్‌ను తీసుకొచ్చిన ఘనత జాస్తి వెంకట్‌కే దక్కుతుంది. తన మాతభూమితో పాటు ఎంతోమంది పేదలకు వైద్యం అందించటంలో ముఖ్య భూమిక పోషిస్తున్న వెంకట్ ఎంతో పుణ్యాన్ని తన అకౌంట్‌లో వేసుకుంటున్నారు.

**జాస్తి సేవలతో ప్రజలకు మేలు...**
కొసరాజు బాపయ్యచౌదరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు
జాస్తి వెంకట సేద ప్రజలకు తన వైద్య సేవల ద్వారా ఎంతో మేలు చేకూరుస్తున్నారు. తన కుమారుడు వెంకట్ పేద ప్రజలకు చేస్తున్న సేవలకు జాస్తి సుబ్బారావు ఎంతో ఆనందపడతారు. అంతేగాక రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా పేద ప్రజల వైద్య సాయం కోసం అందరు ముఖ్యమంత్రులకు సహాయ నిధికి తనవంతుగా జాస్తి వెంకట్ ఆర్థికసాయాన్ని అందించారంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

**ఆదర్శప్రాయుడు జాస్తి వెంకట్...**
పోలవరపు వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు
వైద్య సేవల్లో పలువురికి జాస్తి వెంకట్ ఆదర్శప్రాయుడిగా నిలిచారు. గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పటల్ నిర్మాణంతో కష్ణాజిల్లాతో పాటు ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఏలూరు, గోదావరి జిల్లాల ఎంతోమంది పేద ప్రజలకు కంటి వైద్య సేవలు అందుతాయి. ఈ హాస్పటల్‌లో సేవలే గాక అంతేగాక జాస్తి వెంకట్ చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్సలను చేసేందుకు హైదరాబాద్ నిజాం ఆసుపత్రిలో రూ.10కోట్లతో ఒక ప్రత్యేక విభాగాన్ని తన ఆర్థికసాయంతో ఏర్పాటు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.


ఫోటోస్లగ్ : 1 : సీఎం చంద్రబాబుకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు జాస్తి వెంకట్ చెక్కును అందజేస్తున్న దశ్యం
2 : సీఎం రేవంత్‌రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్‌కు జాస్తి వెంకట్ చెక్కును అందజేస్తున్న దశ్యం
3 : రూ.15కోట్లతో జాస్తి వెంకట్ నిర్మించిన ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పటల్ ఇదే...
4 : ప్రఖ్యాత గాంచిన సువెల్ ఫార్మా అధినేతగా ఎదిగిన జాస్తి వెంకట్
5 : జాస్తి సుబ్బారావు చలివేంద్ర సేవలు(ఫైల్)
6 : జాస్తి వెంకట్
7 : వివరిస్తున్న డాక్టర్ వెంకట్రావు
8 : పొట్లూరి రవికుమార్
9 : కొసరాజు బాపయ్యచౌదరి
10 : పోలవరపు వెంకట్రావు

## కుందుర్పిలో హరి హరేశ్వర ఆలయం అనవాళ్ళును గుర్తింపు.

**కుందుర్పి, ఏప్రిల్,30, జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన అతి ప్రాచీన శివాలయం, చాకలి వారి గుడిని, శ్రీ హరి హరేశ్వర స్వామి ఆలయముగా ఆనవాళ్లు ఉన్నట్టు ఏపీ ఉమ్మడి రాజధాని హైదరాబాద్ వాసి, అగమన శాస్త్ర వేత్త ,వేద పండితులు సందీప్ శర్మ పేర్కొన్నారు, సోమవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక బిఎస్ఎన్ఎల్, టవర్ ప్రక్కన వెలసిన శివాలయం లేదా చాకల వారి గుడిని కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి మఠం పీఠాధిపతి, శ్రీ భారతీయ తీర్థ స్వామి వారి ఆదేశాల మేరకు ఈ పరమ పవిత్రమైన ఆలయంలో నిశితంగా పరిశీలించారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.**
శృంగేరి భారతీయ తీర్థ స్వామి ఆదేశాల మేరకే ఈ ఆలయంలో శివుడు ,మహా విష్ణువు కలిసి ఉన్నట్టు హరి హరేశ్వర విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తామని వివరించారు. మండలంలోని తూముకుంట గ్రామంలో వెలిసిన అతి ప్రాచీన హరిహర ఆలయం చాలా అద్భుతంగా వెలిసిన విషయం విదితమే.
ఈ క్రమంలోని తూమకుంట తరహాలోనే కుందుర్పి గ్రామంలో హరిహరేశ్వర స్వామి ఆలయం



వెలిసినట్టు ఆనవాళ్లు నేటికి వున్నట్లు సందీప్ శర్మ పరిశీలనలోను గుర్తించామన్నారు.
అనంతరం సందీప్ శర్మ పండితుడికి గ్రామస్తులు పూలమాలవేసి దుశాలువ కప్పి ఘనంగా సత్కరించారు.
స్థానిక ఆలయ ధర్మకర్త ,ఏ, సత్యనారాయణశాస్త్రి. గ్రామం నడిబొడ్డులో వెలిసిన శ్రీ పేట చెన్నకేశవ ఆలయం, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ముఖద్వారం అత్యంత సుందరంగా నిర్మించారని, కోటలో వెలిసిన వీరభద్ర లక్ష్మీ నరసింహా ఆలయాలు, అలనాడు నిర్మించిన రని గుర్తుచేశారు. జైనుల పరిపాలన కాలంలో నిర్మించిన గుమ్మటం శివాలయం ఇండో ఇండియన్ తరహాలో ఆలయాలు



సుందరంగా నిర్మించినారు. నేటికీ ఆ అన్నవాళ్లు ప్రత్యక్షంగా కనబడు తున్నాయని వేదపండితుడికి దృష్టికి నిశితంగా వివరించారు. అలనాటి పాలకులు ఎలుబడిలో కుందుర్పిలో పురాతన ఆలయాలు అనేక వందల సంఖ్యలో వెలసాయని, అపార ఘన చరిత్ర కలదని, జిల్లాలోనే కుందుర్పి గ్రామం దేవాలయాలుకు పుట్టినిల్లుగా వెరిజల్లిందని, జిల్లా పురావస్తు ప్రదర్శనశాల ఏడి అధికారి, రజిత గుర్తించారని వివరించారు. ఈ ఆలయంలో సందర్శించిన వారిలో ఆయనతోపాటు ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి కుందుర్పి,గ్రామస్తులు శేషాద్రి గంగాధర ,మనోజ్, శ్రీనివాసులు, ప్రసాదు, కృష్ణ, వన్నూరు స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, వికలాంగులు, అనాధలకు పింఛన్లతో పాటు ఉచిత ఆయుర్వేద మందుల పంపిణీ
## సేవా కార్యక్రమం నిర్వహించిన జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ అధినేత క్వారీ అబ్దుల్ సుభాన్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 30:**
ఒంటిమిట్ట సమీపంలోని మలకాడపల్లి గ్రామంలో ఉన్న జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, అనాధలకు ప్రతినెలా అందించే పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పింఛన్లతో పాటు ఉచితంగా ఆయుర్వేద మందులను కూడా పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ కేరళ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ అలి కుట్టి అందజేసిన ఔషధాలను ట్రస్ట్ నిర్వాహకులు పేదలకు ఉచితంగా అందించారు. మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, పక్షవాతం, షుగర్, బీపీ, థైరాయిడ్, గ్యాస్ సమస్యలు వంటి అనేక వ్యాధులకు ఈ మందులు ఉపయుక్తంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.
ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుడు ఖ్వారీ అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ, “తన చివరి శ్వాస వరకు పేదల సేవలోనే కొనసాగుతాను. అనాధలు, అభాగ్యులు, పేదలకు న్యాయం చేయడమే మా



లక్ష్యం. వారి కోసం ఎంతదూరమైనా వెళ్లి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాను” అని పేర్కొన్నారు. అలాగే మండలంలోని వివిధ మసీదుల్లో సేవలందిస్తున్న ఇమాములకు, ముఅజ్జినులకు ప్రతినెలా పింఛన్లు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. మదరసాలో వందమంది బాలురు వందమంది బాలికలకు ఉచితంగాహాస్టల్ తో పాటు విద్యాభ్యాసం కూడా అందిస్తామన్నారు. తమ పిల్లలను మధురాసాలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు



ఇక రాబోయే 8, 9 తేదీలలో రాచపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, షుగర్ మియా, మదనస సంస్థ నిర్వాహకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# వైభవంగా చిన వెంకన్న ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం..

## చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి. సుధాకర్ రావు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలక మండల సభ్యులు..



వేదికపై జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.



ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన కూటమి నాయకులు,భక్తులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతన పాలకమండలి కొలువుదీరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా నియమించిన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా వేదికపై ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం దేవస్థానం చైర్మన్‌గా నియమించిన ఎస్.వి. సుధాకర్ రావు వేద మంత్రోచ్ఛారణల మధ్య బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు 17 మంది పాలకవర్గ సభ్యులు, మరియు 3 ప్రత్యేక ఆహ్వానితులు స్వామివారి సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

వీరితో పాటు కూటమి నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు భక్తులు తరలివచ్చి నూతన పాలకమండలికి అభినందనలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం అర్చకులు సభ్యులకు ఆశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ...."శ్రీవారి సేవ చేసే భాగ్యం దక్కడం పూర్వజన్మ సుకృతం. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ట్రస్టు బోర్డు సభ్యులు ఆలయ పవిత్రతను కాపాడటంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో రాజీ పడకూడదు. పారదర్శకమైన పరిపాలభాధ్యతలు దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలి" అని ఆకాంక్షించారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి. సుధాకర్ రావు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు అందరినీ సమన్వయం చేసుకుంటూ ఆలయ అభివృద్ధికి, భక్తుల రక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆలయ ఈవో, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విజయపురి సౌత్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాలు: 87% విజయం!

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 30**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజయపురి సౌత్‌లో 10వ తరగతి పరీక్షల ఫలితాలు అద్భుతంగా వచ్చాయి. షేక్ సమీనా 567 మార్కులతో పాఠశాల మొదటి ర్యాంక్ సాధించగా, మహేష్ 565 మార్కులతో రెండో స్థానం, జి. శరణ్య 564 మార్కులతో మూడో ర్యాంక్ దక్కించుకున్నారు.

పాఠశాలలో 86 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే, 75 మంది ఉత్తీర్ణులై 87 శాతం ఫలితాలు సాధించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందాలు తెలియజేస్తూ, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

పాఠశాలలో ఉత్తమ వాతావరణం, ఉపాధ్యాయుల కృషి ఈ విజయానికి కారణమని తెలిపారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాల**

స్థానికంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల




బాలికల పాఠశాల నందు గల పదవ తరగతి విద్యార్థులు 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 58 విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు తెలిపారు . 87 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ వాణి రాణి తెలిపారు. పదోతరగతి పరీక్ష రాసిన విద్యార్థిని లో నందిని భాయి 576 మార్కులు, టి పవిత్ర 567 మార్కులు, ఆర్ అజంత 558 మార్కులు, బి




నాగలక్ష్మి 558 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

# 10వ తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థులకు ఒంటిమిట్ట సి. ఐ పి. వెంకటేశ్వర్లు సందేశం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్30::**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా గురువారం పదో తరగతి ఫలితాలు విడుదలైన నేపథ్యంలో ఒంటిమిట్ట సి. ఐ పి. వెంకటేశ్వర్లు విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముఖ్య సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయం అపజయం అనేవి జీవితంలో సహజమైన భాగాలని తెలిపారు. 10వ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ఫెయిల్ అయిన విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందవద్దని సూచించారు.

ఒక పరీక్షలో వచ్చిన ఫలితం జీవితానికి అంతిమ నిర్ణయం కాదని, అపజయం అనేది విజయానికి తొలి మెట్టు అని గుర్తు చేశారు. గతంలో ఫెయిల్ అయినప్పటికీ తిరిగి కష్టపడి చదివి, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న వారు అనేకమంది ఉన్నారని పేర్కొన్నారు.



ఫలితాల్లో అనుకున్న మార్కులు రాకపోయినా లేదా ఫెయిల్ అయినా, విద్యార్థులు మానసిక ధైర్యం కోల్పోవద్దని, మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.

తల్లిదండ్రులు కూడా ఫెయిల్ అయిన విద్యార్థులను మందలించడం, అవమానించడం లేదా మనస్తాపానికి గురిచేసేలా మాట్లాడడం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బదులుగా వారికి ధైర్యం చెప్పి, భవిష్యత్తుపై ఆశాభావం కలిగించాలని కోరారు.

జీవితం ఎంతో విలువైనది అని, తాత్కాలిక అపజయాల కారణంగా ఎలాంటి ఆతుర నిర్ణయాలు తీసుకోరాదని సి. ఐ సూచించారు. ఈసారి సాధ్యం కాకపోతే, వచ్చే అవకాశంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

ఫలితాల కారణంగా ఎవరైనా విద్యార్థులు మానసిక ఒత్తిడి లేదా నిరాశకు గురైతే, కౌన్సిలింగ్ నిమిత్తం ఒంటిమిట్ట సి. ఐ వారి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

పరీక్ష ఫలితం ఒక దశ మాత్రమేఁ జీవితం అంతకంటే ఎంతో పెద్దది. ధైర్యంగా ముందుకు సాగండి,విజయంతప్పకుండా మీ సొంతమవుతుంది" అని ఒంటిమిట్ట సి. ఐ పి. వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడుల 'టెన్త్' జోరు..!

- గూడూరు నియోజకవర్గంలో విద్యా విప్లవం!
- ప్రభుత్వ బడుల ప్రభంజనం,
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యార్థుల సత్తా!
- ప్రభుత్వ చదువు.. మార్కుల విందు.!
- 123 మందికి 500 పైగా మార్కులు, నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల టాపర్‌గా పి. స్పందన (584)
- సత్తా చాటిన మల్లాం, మెట్టు, తిక్కవరం ప్రభుత్వ పాఠశాలలు.!

**నెల్లూరు, ఏప్రిల్ 30 , జనసముద్ర జిల్లా ప్రతినిధి .**

ప్రభుత్వ పాఠశాలలు కేవలం పేదల చదువులకే పరిమితం కాదు.. అవి ప్రతిభా పాఠశా లకు నిలయాలని నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గ పదో తరగతి ఫలితాలు మరోసారి చాటిచెప్పాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ తోడై ప్రభుత్వ బడులు విజయకేతనం ఎగురవేశాయి. ప్రైవేటు విద్యా సంస్థల హోరులోనూ, తమదైన శైలిలో అత్యుత్తమ మార్కులు సాధించి విద్యా రంగంలో సరికొత్త విప్లవానికి తెరలేపారు ఇక్కడి విద్యార్థులు.మెరిసిన మల్లాం ఆణిముత్యం

చిట్టమూరు మండలం మల్లాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి. స్పందన 584 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల టాపర్‌గా నిలిచింది. ఆమెతో పాటు



మెట్టు జెడ్పీ ట పాఠశాలకు చెందిన బండి యశ్విత (577) తృతీయ స్థానంలో నిలిచి తమ పాఠశాలల కీర్తిని దశదిశలా చాటారు. ఒక్కరు ఇద్దరు కాదు.. ఏకంగా 123 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం.గణాంకాల్లో 'గూడూరు' జోరు నియోజకవర్గ వ్యాప్తంగా 1,533 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 1,083 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 70.6గా నమోదైంది.

బాలికల ప్రాబల్యం:

ఈ ఫలితాల్లోనూ అమ్మాయిలే పైచేయి సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 78.4గా ఉండగా, బాలురు 62.9 శాతంతో నిలిచారు.

విజయానికి బాటలు వేసిన కారకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న కార్పొరేట్ స్థాయి వసతులు, విద్యార్థి మిత్ర , తల్లికి వందనం వంటి సంక్షేమ ఫలాలు విద్యార్థుల్లో భరోసాను నింపాయి. దీనికి తోడు ఉపాధ్యాయుల అంకితభావం, ప్రత్యేక తరగతుల నిర్వహణ విద్యార్థులను విజేతలుగా నిలబెట్టాయి.

డిప్యూటీ డీఈఓ సనత్ కుమార్ స్పందన:

"ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు ఏమాత్రం తీసిపోరని ఈ ఫలితాలు నిరూపించాయి. ఉపాధ్యాయుల కృషితో పాటు విద్యార్థుల కఠోర శ్రమ ఈ విజయానికి పునాది. భవిష్యత్తులో తల్లిదండ్రులు తమ పిల్లలను నిశ్చింతగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించవచ్చు."

మారుతున్న తల్లిదండ్రుల ఆలోచన

నేడు వెలువడిన ఫలితాలను చూసి సామాన్య ప్రజానీకం ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. వేల రూపాయల ఫీజులు చెల్లించినా రాని మార్కులు, అతి తక్కువ ఖర్చుతో ప్రభుత్వ బడుల్లో లభిస్తుండటంతో తల్లిదండ్రుల చూపు ఇప్పుడు సర్కారీ చదువుల వైపు మళ్లుతోంది. మౌలిక వసతులు, నాణ్యమైన బోధన ఉంటే తమ పిల్లలు అద్భుతాలు చేస్తారని గూడూరు విద్యార్థులు నిరూపించారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆశయాలను నిజం చేస్తూ విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు గర్వకారణం అని ప్రభుత్వ పాఠశాలలఉపాధ్యాయులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పదోతరగతి ఫలితాల్లో సత్తా చాటిన సీతానగరం విద్యార్థులు



పి. నిశాంత్ (590) విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్

- ప్రైవేట్ స్కూళ్ల హవా
- వెనుకంజలో సర్కార్ బడులు
- సర్కారు బడుల్లో బాలికలు, ప్రైవేటు బడుల్లో బాలురు హవా.

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 30/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలో పదోతరగతి వార్షిక ఫలితాల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు.

ఈ ఏడాది మండల వ్యాప్తంగా 91 శాతం ఉత్తీర్ణత నమోదైందని మండల విద్యాశాఖ అధికారి కె. స్వామి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్తిపాడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన బట్టు దేవి 586 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించగా, వెదుళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన బండి చైతన్య జ్యోతి 578 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలువగా, చిన్నకొండేపూడి ప్రభుత్వ పాఠశాలకు చెందిన మేడిశెట్టి భువనేశ్వరి 577




బట్టు దేవి (586)

మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. అలాగే మండలంలోని ప్రైవేటు పాఠశాలలకు చెందిన శ్రీ మహతి పాఠశాలకు చెందిన పి. నిశాంత్ 596 మార్కులు, జ్ఞాననిది విద్యానికేతన్ కు చెందిన మేని గణేష్ 590 మార్కులు, శ్రీ హర్షవర్ధన పబ్లిక్ స్కూల్ కు చెందిన టి. గణేష్ బాబు 585 మార్కులు సాధించినట్లు స్వామి నాయక్ తెలిపారు.

పరీక్షల్లో ఆశించిన ఫలితాలు సాధించని విద్యార్థుల కోసం ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే 25 నుండి జూన్ 4 వరకు ఎటువంటి లేట్ ఫీజు లేకుండా మే 1 నుండి మే 9 వరకు పరీక్ష రుసుమును చెల్లించవచ్చునని ఎంఈఓ స్వామి నాయక్ తెలిపారు.

# రెంటాల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులను అభినందించిన నవులూరి శివారెడ్డి




**జనసముద్రంన్యూస్, రెంటచింతల మండలం, ఏప్రిల్ 30;**

ఏప్రిల్ 30వ తేదీ గురువారం రోజున ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదవ తరగతి ఫలితాలలో మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలో ఉత్తమ ప్రతిభ చూపిన రెంటాల జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇకముందు భవిష్యత్తులో కూడా ఈ విద్యార్థులు మరెన్నో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈవిధంగా విద్యార్థినీ, విద్యార్థులను




తీర్చిదిద్దిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.నాగ భారతి కి మరియు పాఠశాల సిబ్బందికి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



# జనగణన కార్యక్రమానికి సహకరించండి

## తహసిల్దార్ కే రాజ్ కిషోర్ మొగల్తూరు

**ఏప్రిల్ 30 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాసిల్దార్ కే రాజ్ కిషోర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జనగణన కార్యక్రమం మే 1 నుంచి మే 30 వరకు మండలవ్యాప్తంగా నిర్వహించబడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడానికి ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని ఆయన కోరారు. గణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, సరైన సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో సహాయపడుతుందని ఆయన వివరించారు. ఎలాంటి అపోహలు లేకుండా అధికారులు, సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

# వేసవి విజ్ఞాన తరగతులు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 30/ జనసముద్రం న్యూస్ :**




స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకులు టి. అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, జ్ఞానాన్ని పెంచే లక్ష్యంతో నిర్వహించిన

ఈ కార్యక్రమంలో పుస్తక పఠనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జి.రాధ 'కోతి-అరటి పండ్లు' కథను చదివి వినిపించగా, పాఠశాల విద్యార్థిని జి.కిరణ్మయి 'నిజము మీద భూమి నిలబడి ఉండును' అనే పద్యం ఆలపించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు.

# బాణావతు లాలు నాయక్ సేవలు అందరికీ ఆదర్శం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 30;**

పల్నాడు జిల్లా మాచర్ల ఆర్టీసీ డిపో లో సూపర్డెంట్ గా పనిచేస్తూ ఏప్రిల్ 30వ తేదీన రిటైర్ అవుతున్న బాణావతు లాలు నాయక్ ప్రతి ఒక్కరికీ ఆదర్శం. విధి నిర్వహణలో భాగంగా ఆయన ఎంతోమంది పేద విద్యార్థులకు బస్ పాస్ లు ఇప్పించటం, దివ్యాంగులకు ఫ్రీ బస్ పాస్ లు ఇప్పించటం లో తనదైన ముద్ర వేశారు. పై అధికారుల మన్నలను పొందుతూ రిటైర్ అవుతున్న లాలు నాయక్ కు తన తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట ఆర్టీసీ డ్రైవర్ గా తన ప్రస్థానం మొదలై, ఆతర్వాత ఏ.డీ.సి గా, టిఐ-3 గా డిప్యూటీ సూపరింటెండెంట్(టి) గా 36 సంవత్సరాలు అనేక డిపోల నందు వివిధ సేవలు అందించారు.



# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

## మదన్మోహన్ దంపతులు చేతుల మీదుగా స్వామివారి కళ్యాణం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 30**
కుర్నూతల మర్రిచెట్టు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా భక్తుల కోలాహల మధ్య జరిగినది స్వామివారి కల్యాణాన్ని తెలుగుదేశం మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ దంపతుల చేతుల మీదుగా పురోహితులు జరిపించారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ లక్ష్మీనరసింహస్వామి భక్తులు తండోపతండాలుగా పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. మండిపల్లినాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , వారి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి స్వామివారి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో నరసింహ స్వామి భక్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్కతుర్తిలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు స్థాపనకు గ్రీన్ సిగ్నల్

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి



**ఎల్కతుర్తి ఏప్రిల్ 30 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ మరియు జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, ఎల్కతుర్తి మండలానికి కోర్టు ఏర్పాటు అనేది చాలా కాలంగా ప్రజల డిమాండ్‌గా ఉందని తెలిపారు. ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకోవడం ద్వారా స్థానిక ప్రజల సమస్యలను అర్థం చేసుకుని స్పందించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు న్యాయ సంబంధిత పనుల కోసం మండల ప్రజలు జిల్లా కేంద్రాలకు లేదా ఇతర దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, దీనివల్ల సమయం, ధనం రెండూ వృథా అవుతున్నాయని చెప్పారు. కొత్తగా కోర్టు ఏర్పాటు కావడం వల్ల ఈ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు, న్యాయ సేవలు సులభంగా ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అలాగే కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని, స్థానికంగా న్యాయం అందుబాటులో ఉండటం వల్ల ప్రజల్లో న్యాయ వ్యవస్థపై విశ్వాసం మరింత పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధికి ఈ కోర్టు స్థాపన ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడీ టీచర్లకు 49 స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరకగూడెం మండలంలోని రైతు వేదికలో అంగన్వాడీ టీచర్లకు 49 స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైల్డ్ సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్, స్టే అవే ఫ్రమ్ డ్రగ్స్, సైబర్ నేరాలపై జాగ్రత్తలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు మరియు ఎలొప్మెంట్ కేసుల నివారణ వంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి అంగన్వాడీ సిబ్బందికి మార్గదర్శకాలు అందించారు. అలాగే ఈ కార్యక్రమంలో 9 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గ్రామ స్థాయిలో బాలల అభివృద్ధికి పునాది వంటివని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసం మాత్రమే కాకుండా, వారి భద్రత మరియు సంరక్షణలో అంగన్వాడీ టీచర్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్ల ద్వారా పిల్లల వివరాలను సమయానికి నమోదు చేయడం, పోషకాహార పర్యవేక్షణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమాచారాన్ని ట్రాక్ చేయడం వంటి సేవలు మరింత సమర్థవంతంగా అందించవచ్చని పేర్కొన్నారు.
యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారుతోందని, దీనిని అరికట్టేందుకు గ్రామ స్థాయిలోనేఅవగాహనకార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల నుండి పిల్లలను రక్షించేందుకు తల్లిదండ్రులకు, విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలు మరియు ఎలొప్మెంట్ కేసులు సమాజంలో ఆందోళనకర విషయాలని, వాటి నివారణకు సమష్టి కృషి అవసరమని అన్నారు.
ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో వట్టం కాంతయ్య , ఎంపీడీవో డి.వి. కుమార్ , ఐసీడీఎస్ సూపర్వైజర్ స్ఫూర్తి , ఆర్ఐ , జిపిఓ , జిపి సెక్రటరీ , మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ , సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఎర్ర సురేష్ , తొలెం నాగేశ్వరావు , రాందాస్ నాయక్ , కృష్ణమరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖలు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**జనసముద్రం న్యూస్ అనంతపురం, అర్బన్ ఏప్రిల్ 30 :**



సంక్షేమ శాఖలు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంక్షేమ శాఖలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హెచ్పిటిఎస్ (HPTS) యాప్ ను ఆయా శాఖల అధికారులు రోజు మానిటర్ చేయాలని, యాప్ లో ఫోటోలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో మే నెలాఖరులోగా మరుగుదొడ్లను పూర్తి చేయాలని, అక్కడ వాటర్ కనెక్షన్ ఇవ్వాలని, లేకపోతే క్షేత్రస్థాయి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు వారి పరిధిలోని అన్ని సంక్షేమ హాస్టల్ లను తనిఖీ చేయాలని, వచ్చే అకాడమిక్ ఏడాదిలో అక్కడ పనితీరు మరింత మెరుగుపరిచేలా హాస్టల్ వార్డెన్ లతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి క్వార్టర్ (మూడు నెలలకు)కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, మొత్తం ఏడాది ప్రణాళిక తయారు చేసి అందించాలన్నారు. వికలాంగులసంక్షేమశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 100 శాతం యుడిఐడి కార్డులను మే నెలాఖరుకి పూర్తిగా అందించేలా చూడాలన్నారు.
ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో 16 కోట్ల వరకు రుణాలు ఇవ్వడం జరగగా, రుణాల వసూలు మరింత పెంచడం చేయాలన్నారు. మైనారిటీ వెల్ఫేర్, ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో రుణాల రికవరీ పూర్తి స్థాయిలో చేపట్టేలా దృష్టి సారించాలని, లక్ష్యం ఏర్పాటు చేసుకుని రుణాలను వసూలు చేయాలన్నారు. అన్ని హాస్టల్ లను శుభ్రంగా ఉంచాలన్నారు. ఉద్యోగుల హాజరుకి సంబంధించి ఎఫ్ఆర్ఎస్ యాప్ లో నమోదు సజావుగా జరిగేలా చూడాలన్నారు. పదవ తరగతి ఫలితాలపై అనాలసిస్ చేయాలని, ఫలితాలు ఎందుకు తక్కువ వచ్చాయి కారణాలను తెలుసుకోవాలన్నారు. జిల్లాలోని తిమ్మాపురం పాఠశాలను తనిఖీ చేయాలని, అక్కడ 100 రోజుల కార్యచంద్ర ప్రణాళిక ఏ విధంగా జరిగింది అనేది పరిశీలించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఐవీఆర్ఎస్ కాల్స్ విషయంలో మరింత పురోగతి తీసుకురావాలని, హాస్టల్ లకు సంబంధించి పబ్లిక్ పర్ఫెక్షన్ మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి మరియు బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిపిఓ మరియు ఇంచార్జి జడ్పి సిఈఓ నాగరాజునాయుడు, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి & సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, జడ్ఎస్డబ్ల్యుఓ గిరీష్, ఇంచార్జి డిఈఓ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో జనగాని దీక్షిత ప్రతిభకు శాలువాతో సత్కరించిన చిట్టి గౌడ్ (శ్రీకాంత్)

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 30 (జనసముద్రం):**



పదవ తరగతి ఫలితాల్లో సెయింట్ థామస్ అల్టిట్యూడ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో మంచి ఫలితాలు సాధించారు. ఈ నేపథ్యంలో అదే పాఠశాలకు చెందిన విద్యార్థిని జనగాని దీక్షిత 516 మార్కులు సాధించి మండలంలో అగ్రస్థానంలో నిలిచి అందరి ప్రశంసలు పొందింది. విద్యార్థులు అధిక మార్కులు సాధించడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన జనగాని దీక్షితను వోడితల యువసేన అధ్యక్షుడు, ఐదవ వార్డ్ మెంబర్ చిట్టి గౌడ్ (శ్రీకాంత్) శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘ నాయకులు జనగాని సురేష్ కూడా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్టి గౌడ్ మాట్లాడుతూ, క్రమశిక్షణతో పాటు కష్టపడే తత్వం విద్యార్థులను విజయపథంలో నడిపిస్తుందని చెప్పారు. భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ కార్తీక్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘ నాయకులు జనగాని సురేష్, తల్లిదండ్రులు రాజు, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో విద్యార్థులు అత్యధిక శాతం ఫలితాలు



Anthati Santhosh
Marks 584
SWBH PODALAKUR

**నెల్లూరు, ఏప్రిల్ 30, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
గురువారంవిడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహముల నుండి మొత్తము 358 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 321 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినారు (ఉత్తీర్ణతా శాతము : 89.66). ఫస్ట్ క్లాసులు : 267, సెకండ్ క్లాసులు 45, థర్డ్ క్లాసులు : 9. 27 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినారు. మొత్తము 13 మంది విద్యార్థులు నూటికి నూరు మార్కులు (మాథ్స్ : 5, సోషల్ : 8) సాధించినారు.
జిల్లాలో మొత్తము 40 వసతి గృహముల నుండి పరీక్షలకు హాజరు కాగా అందులో 24 వసతి గృహములు నూరు శాతము ఉత్తీర్ణతా శాతము సాధించినవి.
జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహములలో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థులు :
1. ఎ. సంతోష్, బాలుర వసతి గృహము, పొదలకూరు : 584
2. వి.వి. సూర్య ప్రణీత్, బాలుర వసతి గృహము, కొండాపురం : 574
3. సి.హెచ్. వినీత, బాలికల వసతి గృహము, వింజమూరు 574
4. పి. ప్రవీణ్ కుమార్, బాలుర వసతి గృహము, నర్రవాడ : 565
5. ఎ. సంతోష్, బాలుర వసతి గృహము, కలువాయి : 562

జిల్లా యస్. సి సంక్షేమ మరియు సాధికారతా అధికారి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు మే 1న జిల్లాకు రాక


## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, ఏప్రిల్ 29: జనసముద్రం జిల్లా ప్రతినిధి**
భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు మే 01వ తేదీ నుండి 03వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
మే 01వ తేదీ (శుక్రవారం) ఉదయం 5.15 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి, ఉదయం 5.35 గంటలకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుండి ఉదయం 6.15 గంటలకు ఇండిగో విమానము ద్వారా బయలుదేరి, ఉదయం 7.35 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం ఉదయం 7.45 గంటలకు తిరుపతి నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ఉదయం 9.15 గంటలకు వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్, నెల్లూరుకు చేరుకుంటారు. సాయంత్రం 6.40 గంటలకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నుండి బయలుదేరి, రాత్రి 7.00 గంటలకు నెల్లూరులోని వి.పి.ఆర్ కన్వెన్షన్‌కు చేరుకుని, 7.15 గంటలకు వివాహ వేడుకలో పాల్గొంటారు. అనంతరం రాత్రి 8.00 గంటలకు అక్కడి నుండి బయలుదేరి, రాత్రి 8.20 గంటలకు తిరిగి స్వర్ణ భారత్ ట్రస్ట్, వెంకటాచలానికి చేరుకుని అక్కడే బస చేయనున్నారు.
మే 02వ తేదీ (శనివారం) ఉదయం 8.00 గంటలకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నుండి బయలుదేరి, ఉదయం 8.20 గంటలకు గొలగమూడిలోని శ్రీ వెంకయ్య స్వామి దేవాలయానికి చేరుకుంటారు. ఉదయం 8.30 గంటలకు అక్కడ వెంకయ్య స్వామి గ్రంథావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు అక్కడి నుండి బయలుదేరి, ఉదయం 9.50 గంటలకు తిరిగి స్వర్ణ భారత్ ట్రస్ట్, వెంకటాచలానికి చేరుకుని అక్కడే బస చేయనున్నారు.
మే 03వ తేదీ (ఆదివారం) ఉదయం 5.30 గంటలకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నుండి బయలుదేరి, ఉదయం 7.00 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి ఉదయం 7.40 గంటలకు ఇండిగో విమానము ద్వారాబయలుదేరి,ఉదయం 9.10 గంటలకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# లాలు నాయక్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 30;**
విధి నిర్వహణలో తనదైన శైలిలో ఎన్నో పదవులను అలంకరించి ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా లాలు నాయక్ కు మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ లో ఉత్తమ సేవలు అందించిన లాలు నాయక్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని శివారెడ్డి తెలిపారు.


నవులూరి శివారెడ్డి


నవులూరి శివారెడ్డి

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram